Yeda Ranga Rao

కిరాయి యుద్ధవీరులు

శ్యాంబాబు

ఆ గదిలో మేడమ్‌రసూలీ, మెకిన్స్ కాకమరో ఇద్దరు కనిపిస్తున్నారు. మేడమ్‌రసూలీ వెనగ్గా బూతద్దాలు పెట్టుకొన్న ఓ 'నీగ్రో' గదితలుపుదగ్గర గొరిల్లా లాంటి మరో నీగ్రో వున్నారు. ఒకసారి సిగరెట్ పొగపీల్చి వదలి మేడమ్‌రసూలీ వైపుచూశాను.

"లుక్ మాడమ్! మనం ఎంతత్వరగా బిజినెస్‌లోకి వస్తే అంతమంచిది!"— అన్నాను. మెకిన్స్ కూడా సిగరెట్ వెలిగించి నవ్వుతూ నావైపుచూశాడు. "అల్‌రైట్ కల్నల్! విషయం చెపుతా వినండి"— అన్నాడు గొంతుసవరించుకొంటూ.

ఆఫ్రికాఖండం పశ్చిమతీరాన వున్న ఓ చిన్నరాజ్యంలో

ఆ రాచకపు ప్రభుత్వాన్ని పడతోసి విప్లవ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకరావాలి. దానికి మీసహాయం కావాలి''– అన్నాడుమెకిన్స్ సూటిగా నావైపుచూస్తూ.

ఒకక్షణం ఆలోచిస్తూవుండి పోయాను నేను...''చూడండి మేడమ్! అయామె మెర్సినరీ! అంటేడబ్బుకోసం యుద్ధాలుచేసి పెట్టేమనిషిని! మీతరపున ఒకసైన్యాన్ని తయారుచేసి. ఎవరి మీదన్నా యుద్ధం చెయ్యమంటే చెయ్యగలను... అంతేకాని రాజకీయాలలో నేను జోక్యం కల్పించుకోనని మీరు తెలుసుకోవడం ముఖ్యం''– అన్నాను నేను గంభీరంగా, చివరకి.
మేడమ్రసూలి నావైపు నవ్వుతూ చూసింది. ''మీరు చెప్పిన విషయాలు అర్దమైనాయి కల్నల్ బాబీ !రాజకీయాలలో మీకు సంభంధం వుండదు''– అన్నది నిశ్చలంగా.

''మరోవిషయం! భారతదేశానికిగాని. భారతమిత్రదేశాలకుగాని, వారి విధానాలకు వ్యతిరేకంగా' హానిజరిగేలా వుండే యుద్దాల్లో నేను పాల్గొనను అనేవిషయం కూడామీరు తెలుసుకోవడం మంచిది. మీరు నన్ను జయించమని అడుగుతున్న ప్రభుత్వం భారతదేశానికి మిత్రదేశమైతే నేను డీల్ లో నుండి ఇప్పుడే విరమించుకొంటాను''– అన్నానుమళ్ళీ!

నాకు జీవితంలో డబ్బేకాదు, కొన్నిసిద్ధాంతాలుకూడా ముఖ్యమని వాళ్ళకు ఇప్పుడే తెలియజెప్పడం మంచిదనిపించింది ఆ క్షణంలో

మొట్టమొదటి సారిగా మేడమ్రసూలి అంగరక్షకుడు ముంబా కళ్ళజోడు ఓసారి సర్దుకొని నావైపుచూశాడు. మనిషి పిట్టలావున్నా అతని గొంతు చాలాగంభీరంగా వుంది.

కల్నల్ బాబీ! మాదేశంతో భారతదేశానికి. గానీ ఇతర భారతమిత్ర దేశాలకుగాని ఏ రకమైన సంబంధంలేదని.

మనచర్యలవల్ల ఏ హాని కలగదని నేనుహామీనివ్వగలను''— అన్నాడుముంబా.

అవునన్నట్లు తలవుపారు రసూలీ, మెకిన్స్‌లు.

''అయితే చెప్పండి! కానిమరోవిషయం. పూర్తివివరాలు తెలిసేవరకు నేను మీకేమాటా ఇవ్వలేను''— అన్నాను సిగరెట్ ఆర్పేసి మరోటివెలిగిస్తూ.

''ఏగ్రీడ్!—అన్నది మెడమ్‌రసూలీ,

''ఆఫ్రికాఖండం పశ్చిమతీరాన 'కంగారూ'అనే చిన్నదేశం వుంది. నైతికంగాగాని, ఆర్థికంగా గాని ఏరకమైన ప్రాముఖ్యత లేదు. దేశం మొత్తంజనాభాఇరవైలక్షలకు మించి వుండదు ప్రజలుదాదాపు అనాగరికులు ఆఫ్రికన్ అడవిజాతి మనుషులు అడవుల్లోనూ. కొండలచుట్టూ వుండే మైదానంలో చిన్నచిన్న గూడాల్లో నివసిస్తూవుంటారు.

కాంబో పట్టణం మాదేశానికి రాజధాని. దేశం మొత్తం మీద చెప్పుకోదగిన వూరు అదొక్కటె. ఎందుకంటె పోర్చు గీసువాళ్ళు మాదేశాన్ని స్లేవ్ కాలనీగా వుంచి పరిపాలించి నప్పుడు వాళ్ళసైనిక శిబిరాలు, కాలనీగవర్నరు, బ్యాంకు, విదే శస్తులు ఎవరైనా వుండడానికి హోటలు మెదలయిన వన్నీ కాంబోలోనే ఏర్పాటు చేశారు. కంగారూలో ఎక్కడయినా నాగరి కత కనిపిస్తుందా అంటె అది కాంబోలోనే కనిపించాలి. మరొక్క విషయం—సైనిక అవసరాలకోసము ఆరోజుల్లో పోర్చుగీస్‌వారు చిన్నవిమానాశ్రయం కాంబో పట్టణసరిహద్దు ల్లో నిర్మించారు.

కంగారూ రాజ్యం మొత్తం వైశాల్యం వెయ్యిచదరపు మైళ్ళు వుంటుంది. పశ్చిమాన సముద్రం. మిగిలిన మూడుదిక్కులు దట్టమైన అడవులలో నిండిన పర్వతశ్రేణులు వుండడంవలన

నాగరికతలో ఈదేశానికి హెచ్చు సంభంధం లేకుండాపోయింది. వేట, కలప కొట్టడం ప్రజల ముఖ్యవృత్తి. కొంతమంది వ్యవసాయం చేసి పరిపండిస్తారు. అనాగరికత, విద్యాహీనత, బీదరికం ప్రతిచోట ప్రబలి పోయివుంది.

అప్పట్లో కంగారూలో బంగారం గనులుండేవి. అగనుల్లో ఖనిజం ఉత్పత్తి ఆగిపోగానే పోర్చుగీసువారు కంగారూను స్వతంత్రరాజ్యంగా ప్రకటించి వెళ్ళిపోయారు.

స్వతంత్రకంగారూ దేశానికి జనరల్ నిషాన్ మొట్టమొదటి అధ్యక్షుడయ్యాడు. ఇక్కడ జనరల్ నిషాన్‌ను గురించికొంత చెప్పకోకతప్పదు. జనరల్ నిషాన్ ఆఫ్రికన్ జాతులకు చెందిన 'తునీష్' జాతిమనిషి. పోర్చుగీసుసైన్యంలో వున్న ఆఫ్రికన్‌ల దళానికి కమాండరు. కంగారూలో ఏదోరకంగా పోర్చుగీసువారికి దగ్గరగా వున్న వారుతప్ప విద్య నాగరికతలకు దూరంగా వుండి పోయారు అందుచేత నిషాన్ లాంటివారే కంగారూలో విద్యా వేత్తలు, నాయకులనిపించుకొన్నారు.

ప్రభుత్వం లేని రాజ్యంలో అలజడులు రేగుతాయనే భయంతో పోర్చుగీసువారు వెళ్ళిపోతూ తమకు విశ్వాస పాత్రుడయిన జనరల్ నిషాన్‌కు ప్రభుత్వాధికారాన్ని అప్పగించి వెళ్ళిపోయారు. ఇప్పటికి జనరల్ నిషాన్ పదవిలోకివచ్చి పదేళ్ళు కావస్తుంది. కంగారూ రాజ్యం మరింత అనాగరికతకు' పేదరికానికి దిగజారిపోయింది.

జనరల్ నిషాన్, అతనిఅనుచరులైన సైనికులు, బందిపోటు దొంగల్లా వ్యవహరిస్తూ అమాయకులైన ప్రజల్నిపీడిస్తూ, పన్నులు వసూలుచేస్తూ వాళ్ళ ఆనందంలో తేలిపోవడమేగాని, దేశాన్ని అభివృద్ధి చెయ్యాలనే విషయాన్ని పూర్తిగా మరిచి

పోయారు అసలు దేశ పరిపాలన అంటే ఏమిటో వాళ్ళకు తెలియదు. ఎంతోఅయిదేళ్ళనడిస్తే కంగారూ శతాబ్దాల క్రితం వున్న ఆఫ్రికాఖండంస్థితికి దిగజారుతుందం టేఅతిశయోక్తి లేదు.

ఇలాంటి స్థితిలో కంగారూ ప్రజలు అదృష్టంకొద్దీ డాక్టర్ రసూలీ కంగారూలో ఓప్రజా ఉద్యమం బయలుదేరదీశాడు. డాక్టర్‌రసూలీ చిన్నతనంలోనే తల్లిదండ్రులతో పాటు ఓ బాని సగా అమెరికా తీసుకపోబడ్డాడు. కాని కాలక్రమేణా అమెరి కాలో పరిస్థితులు మారడంవల్ల ఆయన అక్కడ విద్యనభ్యసించ డానికి వీలయింది. తన ముప్పై అయిదవఏట పొలిటికల్ సైన్స్‌లో డాక్టరేటు పుచ్చుకొన్న రసూల్‌కి ఎందుకో తన మాతృదేశాన్ని ఓసారిచూడాలని పించివచ్చాడు.

కంగారూలో పరిస్థితులు డాక్టర్‌రసూలీ హృదయాన్ని కదిలించాయి. ఎలా అయినా కంగారూలో పరిస్థితులు మార్చాలని డాక్టర్‌రసూలీ నిర్ణయించుకొన్నారు. దాని ఫలితంగానే కంగా రూలో ప్రజావిప్లవం మొదలయింది.

శాంతి యుతంగా తమప్రయోజనాన్ని సాధించాలని' ప్రజాసామ్య పద్ధతిద్వారానే ప్రభుత్వాన్ని ఏర్పాటుచెయ్యాలని డాక్టర్‌రసూలీ ప్రయత్నించారు. కంగారూలో ప్రవహించే ఒకే ఒక నదికి ఆనకట్టలు కట్టి వ్యవసాయాన్ని వృద్ధిచేసి, ప్రజల జీవన ప్రమాణం పెంచమని డాక్టరసూలీ, నిషాన్‌కు చేసిన విజ్ఞప్తులు ప్రదర్శనలు వ్యర్థమయ్యాయి. ఆయుధ విప్లవం చేయ ట్టాలని డాక్టర్‌రసూలీ తన అనుచరులతో నిర్ణయించేశారు. ఆరాత్రి నిషాన్ అనుచరులు డాక్టర్‌రసూలీని, ఆయన ముఖ్య అనుచరుల్ని బంధించారు.''— మెకిన్సీ ఒక క్షణం చెప్పడం ఆపి సిగరెట్ వెలిగించాడు.

నేను చెప్పింది మనసులో నెమరు వేసుకొంటూ, మనసు

లోనే ఆఫ్రికాఖండం మ్యాపులు పరిశీలిస్తున్నాను. మరోసిగరెట్ వెలిగించి చెప్పమన్నట్టు తలాడించారు.

"ఇదీ మాకంగారూ దేశపరిస్థితి. మేడమ్‌రసూలీ' భార్య అని మీకు అర్థమయే వుంటుంది. మిస్టర్‌లుముంబా. డాక్టర్ రసూలీ కుడిభుజము. ఆరోజురాత్రి వేరే పనిమీద వుండటం చేత నిషన్ సైనికులకు దొరకలేదు. సోకల్నల్ బాబీ, కంగారూలో వున్నసైనికప్రభుత్వాన్ని పడగొట్టి. అభివృద్ధి కాముకులైన డాక్టర్‌రసూలీని మీరు పదవిలోకి తీసుకరావాలి."— అనాడు మెకిన్స్.

నేను నిముషం పాటు మేడమ్‌రసూలీ వైపు దీర్ఘంగా చూస్తూవుండి పోయాను. చివరకి, " ఒక్క విషయం నాకర్థ కావడంలేదు— జనరల్ నిషాన్ ప్రభుత్వాన్ని పడగొట్టడానికి మీరు నాలాటివాళ్ళను ఎందుకు ఏరుకొన్నారు. ఏఇరుగుపొరుగు రాజ్యాల సహాయమో తీసుకోవచ్చుగా? లేకపోతే ఏఅగ్రరాజ్యాన్ని ఆశ్రయించినా మీపని జరిగేదిగదా? పైగా మార్కెట్‌లో ఎన్నోవందలమంది మెర్సినరీలు వుండగా పనిగట్టుకొని ఇండియాలో వున్న నన్ను సంప్రదించడం దేనికి?"— అన్నాను ఒక్కొక్క ప్రశ్నవత్తి పలుకుతూ.

మేడమ్‌రసూలీ క్షణంపాటు నావైపు దీర్ఘంగా చూసింది. " మీకు అర్థమయి వుంటుందను కొన్నాను కల్నల్ బాబీ! కంగారూ చాలాచిన్నదేశం. ఎవ్వరికీ ఏరకంగాను ఉపయోగపడని దేశం. అరాజ్యాలు తమ గ్లోబల్‌స్ట్రాటజీకి ఉపయోగపడే దేశాలకు తప్ప, మిగతా వాటి విషయాల్లో జోక్యం కలిగించుకోవని మీకు తెలుసు.

అయినా మేము ప్రయత్నించాము. ప్రయోజనం లేకపోయింది. కంగారూ ఎవరికీ ఇంట్రస్ట్ కలిగించలేదు. మా

పొరుగురాజ్యాలూ మాకన్నా కాస్త మెరుగ్గా వున్నాయి. అంతే. ఆఫ్రికన్ దేశాల పరిస్థితులు మీకు తెలియనిదేముంది? అంచేత కాంగో, ఆమన్, జాంబియా మొదలయిన రాజ్యాల్లా మెర్సినరీలను ఉపయోగించి మాలక్ష్యాన్ని సాధించదలచు కొన్నాము. వెంటనే నా మాతృదేశమైన అమెరికాలో, మరికొన్ని చోట్లా నిధులు ప్రోగుచెయ్యడం మొదలు పెట్టాము. ఒక అమెరికన్ దాత మాకుకావలసిన నిధి సహాయం చేస్తానన్నాడు మిస్టర్ మెకిన్స్ ఆయన రిప్రజెంటేటివ్. ఇకపోతే మీదగ్గ రకే ఎందుకు రావలసి వచ్చింది.

మొదటికారణం విషయాన్ని రహస్యంగా వుంచడం. మీరు ఒప్పుకోకపోయినా మాప్లాట్ బయటికి రాదనే ధైర్యం. రెండ పది ఈఫీల్డులో యుఆర్‌బెస్ట్ అని తెలుసు కొన్నాము"— అంది చివరివాక్యం చిన్ననవ్వుతో ముగిస్తూ.

నేనుఅయిదు నిమిషాలసేపు దీర్ఘంగా ఆలోచిస్తూ వుండి పోయాను. గదిలో ఆనలుగురు నేనేంచెబుతానో అని కాచుకొని కూర్చున్నాను.

"చెప్పండి కల్నల్‌బాబీ! మీనిర్ణయం ఏమిటి?"— అంది మెడమ్‌రసూల్.

నేనొకసారి గట్టిగా ఊపిరి పీల్చివదిలాను. "నిర్ణయం చెప్పకముందు. అంతకన్నా ముఖ్యవిషయం మరొకటుంది. కేవలం మీరిచ్చే డబ్బుకుఆశపడి నేను యస్ అన్నందువల్ల ప్రయోజనంలేదు. ముందు అసలు కంగారూ రాజ్యాన్ని సైనిక దాడి జరిపి స్వాధీనం చేసుకొనే అవకాశం ఎంతవరకు వుంది అనే విషయాన్ని తేల్చుకోవాలి. అవకాశంవుంటె ఏరకంగావుంది. ఎంతమంది మనుషులు అవసరం, ఏరకమైన ఆయుధాలుకావాలి. ఏరకంగా దాడి జరపాలి,— మొదలయిన విషయాలు నిర్ణయిం

చాలి. ఈ పాసిబులిటీస్ చూసింతరువాతగాని, నారేటునిర్ణయం చెయ్యను. పనినిబట్టి జీతంకదా!"—అన్నాను

"అయితే ఈ విషయాలు తేల్చుకోవడం ఎలా?"—

"అది స్పెషలిష్టుపని. సైనిక వ్యూహం తెలిసిన మనిషి ఇవన్నీ నిర్ణయించాలి"— అన్నాను.

"కల్నల్ బాబీ! ఇండియన్ ఆర్మీ అపరేషనల్ స్కీవ్స్ విభాగానికి మీరు ఒకప్పుడు అధిపతి అని మాకుతెలుసు. ఆ పని మీరే ఎందుకు చేయగూడదు".— అన్నది మెడమ్‌రసూలీ.

నేను ఒక్కక్షణం ఆలోచించాను. "ఆల్‌రైట్ మెడమ్ రసూలీ! ఆపరేషన్ కంగారూ, ప్రాజెక్ట్ మీకు ఇవ్వడానికి పదివేలడాలర్లు అవుతుంది . ఖర్చులు మీవే"— అన్నాను సిగరెట్ ఆష్‌ట్రెలో ఆర్పేస్తూ.

లుముంబా. మెకిన్స్, రసూలీ ముగ్గురు క్షణం పాటు కళ్ళతోనే మాట్లాడుకొన్నారు. ముగ్గురూ నావైపున నవ్వుతూ చూశారు.

"ఆల్‌రైట్ కల్నల్! మీరు పనిప్రారంభించండి ... ఈరోజే మీపేరున స్విట్జర్లాండ్‌లోని నేషనల్ బ్యాంక్‌లో డబ్బుజమకడతాము"—అన్నది రసూలీ లేచి నిలబడుతూ

2

కంగారూ దేశానికి ఏయిరోప్లేన్ సర్వీస్ ఏమీ లేదని తెలుసు కొన్నప్పుడు ఆశ్చర్య పోలేదు నేను. మెకిన్స్ చెప్పిందాని బట్టి అసలు కాంబోఎయిర్‌డ్రోమ్ సరియైన కండిషన్లో వుందో లేదో అనేది అనుమానాస్పదం. కాని అతి త్వరగా కంగారూ చేరాలంటే ఏదో ఓ రకంగా ఆకాశంలో ప్రయాణించడం తప్ప మార్గం లేదు

అంచేతే బొంబేనుండి జాంబియాకు ఎయిర్‌ఇండియా ప్లైట్‌లో వెళ్ళి, అక్కడినుండి ఓ ప్రయివేట్ డకోటా

విమానాన్ని అద్దెకు తీసుకొన్నాను. జాంబియాలో విమాన సర్వీసు నేషనల్ లైజేషన్‌చెయ్యక పోవడం నాఅదృష్టం. విమానంలో నుండి మొట్టమొదటిసారి కంగారూ దేశంలో ప్రవేశించినప్పుడు నా ఆశ్చర్యం వర్ణనాతీతం

మైళ్ళకొలదీ దట్టంగా పెరిగిన అరణ్యాలు,అక్కడక్కడా ఇరవై ముప్పయ్యేసి వున్న గుడిసెల గుంపులు, కంగారూ నాగరికతకు చాలా దూరంగా వున్నదన్న విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి, జాంబియాలో బయలుదేరిన నాలుగు గంటలకు కాంబో సరిహద్దులకు చేరుకొన్నాను.

'నీ స్థానంలోనేనుంటే క్రిందికి దిగడంకాదుగదా, కనీసం తొంగిచూసే ప్రయత్నం కూడా చెయ్యను మిస్టరు''—అన్నాడు విమానం పైలట్.

''ఎండ్వెంచర్లు చెయ్యడ మంటె నాకిష్టం!''—అన్నా నోసారి చిత్రంగా భుజాలెగరేసి.

''నీ ఇష్టం! ఇక నుండి రోజూ నీకోసం ప్రార్థన చేస్తాను!'' అన్నాడు పైలట్ నవ్వుతూ.

కాంబో ఎయిరోడ్రమ్ చూడ్డానికి పెద్దదిగా కనిపిస్తున్నా, ఎక్కడా జన సంచారం మాత్రం లేదు. ట్రాఫిక్ లేక పోవడం వల్ల. బహుశా కంట్రోల్ రూమ్ వుండి వుండదు. పైలట్ రెండు సార్లు ఎయిరోడ్రమ్ చుట్టూ తిరిగాడు అప్రోచ్ కోసం చూస్తూ. ఎయిరోడ్రమ్ బిల్డింగ్ పైకి చాలా మంది సైనికులు వచ్చి విమానం వైపు చేతులు వూపుతున్నారు. మూడవ టర్న్‌లో పైలట్ విమానాన్ని క్రిందకు దించాడు.

మైంటెనెన్స్ లేక పోవడం వల్ల, ఉపయోగం తెలియకుండా ఉపయోగించడం వల్ల రన్‌వే సాఫీగా లేదు. పైలట్

విమానాన్ని ఆపాడు. ఇంజన్ మాత్రం ఆపలేదు.
"ఫ్రెండ్! ఇప్పటి కయినా మార్చు కొంటే వెనక్కి తిరిగి వెళ్ళిపోదాము. రిటర్న్ జర్నీ ఫ్రీగా చేద్దువు గాని"—అన్నాడు పైలట్.
నేను సూట్‌కేసూ, ట్రావెల్ బాగ్ తీసుకొని నిలబడ్డాను.
"థాంక్స్! వచ్చేవారం మళ్ళీ ఇదేసమయానికిరావాలి!" అన్నాను.
"గాడ్ బి విత్ యు!"—అన్నాడతను నా వెనకే వచ్చి తలుపు మూసేస్తూ.

నేను డకోటా నుండి దిగి ఎయిర్‌పోర్ట్ బిల్డింగ్ వైపు నడవడం మొదలు పెట్టాను. ఒక్క నిముషం ఆగి వెనక్కి తిరిగి చూశాను. పైలట్ విమానాన్ని వెనక్కి తిప్పుకొని పైకి తీసుకెళ్లి పోతున్నాడు. వెనక్కి తిరిగి ఎయిరోడ్రోమ్ బిల్డింగ్ వైపు నడకసాగించాను. ఈ పదేళ్ళలో బహుశా ఒక్క విమానం కూడా ఈరన్‌వే మీద పరిగెత్తి వుండదు.

ఎయిరోడ్రోమ్ లోనుండి నీలం రంగు యూనిఫారమ్‌లో వున్న వ్యక్తులు నా వైపు గుంపులు, గుంపులుగా పరిగెత్తి వస్తున్నారు. బహుశా జనరల్ నిషేన్ సైనికులు అయివుండాలి.
"ఏయ్ ఎవరునువ్వు?"—అరిచాడు వాళ్ళలో ఒకడు 'తునీష్' భాషలో

తునీష్, ఆఫ్రికన్ భాషల్లో ఓ ముఖ్యమైన భాష కాంగో యుద్ధంలో పాల్గొనడం వల్ల నాకు తునీష్ మాట్లాడం వచ్చును. అయినా అర్థం కానట్లు వుండి పోయును. దాదాపు యాభై మంది వుండారు వాళ్ళు, నా చుట్టూ గుంపుగా నిలబడ్డారు. అందరూ గోలగా ఓ వింత మనిషిని చూస్తున్నట్లు చూస్తున్నారు నావైపు.

సైనికుల కుండాల్సిన క్రమ శిక్షణగాని, పటుత్వంగాని వాళ్ళదగ్గర వున్నట్లు నాకనిపించలేదు. వాళ్ళ నీలం రంగు యూనిఫాంలు మాసిపోయి, చెమటతో తడిసి వున్నాయి. వాళ్ళ భుజాలమీద' చేతుల్లోనూ వ్రేల్లాడుతోన్న. 303 రైఫిల్సు దువ్మ్ము కొట్టుకు పోయి క్లీన్‌చేసి ఎన్నో సంవత్సరా లయినట్లుగా కనిపిస్తోన్నాయి.

నేనెవరయి వుంటానో వాళ్ళలో వాళ్ళు తునీష్‌లో చర్చించుకొంటూ అరుస్తున్నారు. పోర్చుగీస్ అని ఒకడు, గనులుతవ్వే మనషినని మరొకడు, బానిసల వ్యాపారినని మరి కొందరూ ఎవరికి ఇష్టం వచ్చి నట్టు వాళ్ళ అభిప్రాయాన్ని వెలిబుచ్చుతున్నారు. వాళ్ళలో నుండి ఒకడు ముందుకు తోసుకు వచ్చి నాముందు నిలబడ్డాడు.

వాడి నీలం రంగు యూనిఫాం షర్ట్ షోల్డర్ లూప్స్ మీద మూడు చిలుం పట్టిన ఇత్తడి బొత్తాలు కుట్టి వున్నాయి, అంటే మిగతా సైనికుల కన్నా వీడికి కొద్దిగా రాంక్ ఎక్కువ వుంటుంది. దాదాపు నా అంత పొడుగు న్నాడు. నా ముందు నిలబడి ఓసారి కోపంగా చూశాడు. సైనికుల్లో ఒక్క క్షణం నిశ్శబ్దం అలుము కొంది. చెమటలు కారుతోన్న వాళ్ళ నల్లని ముఖాలు నన్నే చూస్తున్నాయి.

"ఎవరు నువ్వు ఆ విమానం ఎవరిది?"—అరిచాడు వాడు తునీష్‌లో...

నేనుఅర్థంకానట్లు కళ్ళుచిట్లించి చూశాను.

"చెప్పవేరా పంది లం...కొడకా!"—అన్నాడు వాడు మళ్ళీ ఉరుముతున్నట్లు

చుట్టూ వున్న సైనికు లందరూ గొల్లున నవ్వారు. వెనక నుండి ఈలలు, చప్పట్లు మ్రోగాయి.

నేను వాళ్ళుమాట్లాడుతున్నది అర్ధంకానట్లుబిత్తరపోయి చూశాను..."టూరిస్ట్!...అమెరికన్..."—అన్నాను వాడి వైపే చూస్తూ...

నిముషం పాటువాడు నావైపునిశితంగాచూస్తూ వుండి పోయాడు. సైనికుల్లో కొందరు 'డాలర్స్' అంటూ ఏదో మాట్లాడు కొంటున్నారు.

"సో యు అర్ ఏన్ అమెరికన్ టూరిస్ట్?"—అన్నాడు వాడు చివరికి ఒక్కొక్క పదాన్ని వత్తి వత్తి పలుకుతూ ఇంగ్లీషులో.

ఈసారిఆశ్చర్య పోవడంనావంతయింది. ఈ మారుమూల అనాగరిక దేశంలో ఇంగ్లీషు మాట్లాడ గలిగిన వాళ్ళు వుంటారని ఎవరు వూహించ గలరు!

"యస్! అయామ్ బాబీ సింప్సన్!"—అన్నానుచేతినిముందుకు చాపుతూ.

"గ్లాడ్టు మీట్యు మిష్టర్ సింప్సన్! అయామ్ కెప్టెన్ ట్రూమా!"—అన్నాడు వాడు.

అక్కడినుండి సంభాషణంతా ఇంగ్లీషులోనే సాగి పోయింది. నేను అమెరికన్ని అని ట్రూమా గాడు తెలుసు కొన్న వెంటనే వాడి ప్రవర్తన లోని మార్పుకు కారణం వాడికి ప్రఖ్యాత పారిశ్రామిక సంస్థ ఇంజనీర్నని,కంగారూలో పరిశ్రమలు స్థాపించడానికి వున్న అవకాశాలను పరిశీలించడానికి వచ్చాననీ చెప్పాను. ఆశ్చర్య పోయినట్లు కనిపించాడు డాలర్ల విలువతెలియడంవల్లనే నన్ను కంగారూ ఎందుకొచ్చావని అడిగాడుకెప్టెన్ ట్రూమా.

"కంగారూలో పరిశ్రమలా?"—అన్నాడు నామాట నమ్మ లేనట్లు.

"యస్! మీ దేశంలో కలప, విస్తారంగా దొరుకుతుందని విన్నాను. అలాగే రబ్బరు. ఆధునిక యుగంలో కొన్ని ప్రత్యేక రకాలైన కలపకు, రబ్బరుకు విపరీతమైన వుపయోగాలు వున్నాయి. లాభసాటిగా ఇక్కడ వుత్పత్తి చేసే అవకాశం వుంటే, మీ ప్రభుత్వానికి, మాకు కూడా లాభదాయకంగా వుండేట్లు ఓ ఒప్పందానికి రావచ్చు."—అన్నాను.

అంతా విని చిత్రంగా భుజాలెగరేశాడు. "అదంతా పరిశ్రమల మంత్రికి, ప్రసిడెంటుకి సంభంధించిన విషయం. కాని ముందుగా కాంబోలో ప్రవేశించాలంటే టూరిస్ట్ టాక్స్ కట్టాలి?"—అన్నడు ట్రూమా.

"ఎవరికి? ఎక్కడ కట్టాలి?"—అన్నాను

"నాకే! నగరంలో కొచ్చే కొత్త వాళ్ళనందర్నీ సోదాచేసి, వాళ్ళ వల్ల ప్రమాదం లేదని మేము అనుమతి ఇస్తే తప్ప మిమ్మల్ని నగరంలో తిరగ నివ్వరు..."—అన్నాడు ట్రూమా.

"ఆల్ రైట్! ఎంత?"—అన్నాను.

"వంద అమెరికన్ డాలర్లు"—అన్నాడు కెప్టెన్ ట్రూమా

3

కాంబో పట్టణాన్ని ఓ దేశానికి రాజధాని అంటే ఎవరూ నమ్మరు. మామూలు పట్టణంలా వుంది. రోడ్ల నిండా ఎక్కడ చూసినా రైఫెల్స్ పట్టు కొన్న సైనికులు తిరుగుతూ వున్నారు. దేశంలో ఎక్కడా సివిల్ అడ్మిని ‌స్ట్రేషన్ వున్నట్టు కనిపించలేదు. ప్రసిడెంట్ తాలూకు టాక్స్ కలెక్టర్లు మాత్రం తమ ఇష్టం వచ్చినట్లు ప్రజల దగ్గర డబ్బు వసూలు చేసి, తాము మిగుల్చు కొన్నది మిగుల్చు కొని మిగిలింది ప్రసిడెంట్‌కు కడుతున్నారు.

ఊరు పెద్దగా వున్నా అన్నీ పాత ఇళ్ళే కనిపిస్తున్నాయి. కొత్త కట్టడాలనేవి లేవు. నేను అమెరికనన్ని చెప్పు కోవడం వలన, డబ్బు కాస్త విచ్చల విడిగా డాలర్లలో ఖర్చు పెట్టడం వలన, కంగారూలో పరిశ్రమలు పెడతానని చెప్పడం వలన. జనరల్ నిషేన్ ప్రభుత్వంలోని ముఖ్య ఉద్యోగులకు త్వరగానే పరిచయం అయ్యాను. ముఖ్య ఉద్యోగులు అంటే వాళ్ళు ఏవో కార్యాలు నిర్వహిస్తారని కాదు, తనను సపోర్ట్ చేసే మనుషులను నిషేన్ అలా నియమించాడు అంతే!

రెండు రోజులు వున్న తరువాత కంగారూలో నేను చూడవలసింది, తెలుసుకో వలసింది ఏమీ లేదనిపించింది. ప్రభుత్వ అధికారుల్లో, పరిశ్రమల మంత్రి అని పిలువబడే ఓ తునిష్ జాతి మృగంతో పరిచయాలు ఏర్పడం వల్ల, ప్రసిడెంట్ పాలస్ కూడా క్షుణ్ణంగా చూసే అవకాశం లభించింది. ఇదివరకు పోర్చుగీసు గవర్నరు బంగళానే ప్రస్తుతం అధ్యక్షుడి కార్యాలయంగా, నివాసంగా వాడు తున్నారు.

ప్రసిడెంషియల్ పాలస్‌కి ఓ అరమైలు దూరంలో 'కంగారూ' ఆర్మీ హెడ్ క్వార్టర్స్ భవనం వుంది. ఈ భవనంలోనూ, చుట్టూ వున్న మట్టితో కట్టినమిద్దెల్లాంటి బారకాసుల్లోనూ ఓ నాలుగు వందల మంది వరకూ సైనికులు వున్నారు.

కాంబో సముద్ర తీరాన వుండడం వలన, చిన్న రేవు కూడా వుంది. ఓడలు లోపలకి రాదగిన రేవుకాదు. కానీ లాంచీలు లాంటివి ఆపవచ్చు. కంగారూమొత్తం సైనికదళం వెయ్యి మంది కన్న ఎక్కువ వుండదని అంచానా వేశాను. నగరంలో వున్న ఆరు వందలూ కాక మిగిలిన వాళ్ళు, దేశం అంతటా చెల్లాచెదరై ముప్పయిచొప్పున తిరుగుతూ పన్నులు

వసూలు చేస్తువుంటారట.

ప్రెసిడెంట్ పాలస్‌ను స్వాధీనం చేసుకో గలిగితే, కంగారూ దేశం స్వాధీన మైనట్లే అనిపించింది. జనరల్ నిషెన్, దేశంలో తిరుగు బాటు మొదలయి నప్పటి నుండి పాలస్ వదలి బయట రావడం లేదు. పాలస్ లోపలే వున్న అండర్ గ్రౌండు జైలులో డాక్టర్ రసూలీ, అతని అనుచరులు బంధింపబడి వున్నారని తెలుసుకొన్నాను.

నగరం మొత్తం మీద పదంటె పది మోటారు వాహనాలు వున్నాయి. అందులో నాలుగు రెండవ ప్రపంచ యుద్ధం కాలంనాటి పాత ట్రక్కులు' ఒక్క జీపు, మిగతా వాటిలో రెండు ప్రెసిడెంట్ కార్లు, మిగిలినవి ఉన్న తాధికారుల వాహనాలు. విమానాలు గాని, టాంకులు లాటివి గాని వున్నట్లు కనిపించ లేదు. పాలస్ ప్రహరీ గోడపైన మాత్రం 30 యమ్ యమ్ ఫిరంగి ఒకటి కనిపించింది. అది పని చేసే స్థితిలో వుందో లేదో చూసే అవకాశం నాకు లభించలేదు.

నా పరిశోధన పూర్తయిన తరువాత మిగిలిన నాలుగురోజులు, బయిటికి పోకుండా ప్రెసిడెంట్ పాలస్‌లో నాకిచ్చిన గదిలో గడపాను. ఇక్కడ వున్న పరిస్థితుల్లో బయట తిరగడం అంతక్షేమం కాదనిపించింది.

వారం చివర ఏయిరో డ్రామ్‌లో డకోటాను చూసే ప్పటికి నాకు ప్రాణం లేచివచ్చింది. కంగారూ పరిశ్రమలు మంత్రి ఎయిర్‌పోర్ట్ బిల్డింగ్ వరకూ నాతోవచ్చాడు. "మిస్టర్ సింప్సన్! మీరు త్వరలోనే ఏదో పరిశ్రమ ఇక్కడ ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను, మరిచి పోకండి"— అన్నాడు నవ్వుతూ.

నేను పరిశ్రమ పెడితే ప్రతి ఏటా ఎవ్వరికీ చెప్పకుండా అతనికి పదివేల డాలర్ను మా కంపెనీ తరుపున ఇస్తానని ఆశపెట్టాను.

"తప్పకుండా! బహుశా వచ్చే నెలలోనే మా ఇంజనీర్లు పని ప్రారంభిస్తారు లెండి"—అన్నాను విమానం వైపు నడుస్తూ...

"మరి నా...."—గొణుగుతున్నాడు పరిశ్రమల మంత్రి. కోటు జేబులోనుండి పది వంద డాలర్ల నోట్లు బయిటికి తీశాను. అతని చేతులో పెడుతూ.

"మా కంపెనీ ఇక్కడ ఉత్పత్తి మొదలెడితే మీకు ఇంకా గిట్టుబాటవుతుంది"—అన్నాను, పరిశ్రమల మంత్రి ఆనందంగా నవ్వాడు, నేను డకోటా వైపు పరుగు తీశాను.

4

నారిపోర్టు రెండు, కాపీలుగా తయారు చేశాను. ఒక కాపీ మేడమ్ రసూలీ, రెండో కాపీ మిగిలిన ఇద్దరూ చాలా ఆతృతగా చదివారు. వాళ్లు చదువుతున్నంత సేపూ నేను వరసగాసిగరెట్లు తగలేస్తూ, స్కాచ్‌సిప్ చేస్తూ కూర్చున్నాను.

"కంగారూను స్వాధీనం చేసు కోవడం మీరు చెప్పినంత తేలిగ్గా జరిగి పోతుందా?"— ఆశ్చర్యంగా అడిగింది మేడమ్ రసూలీ

చిన్నగా తల వూపాను నవ్వుతూ."యస్ మాడమ్! కంగారూలో వుండే కొన్ని ప్రత్యేక పరిస్థితుల వల్ల అది సాధ్యమయ్యే అవకాశం వుంది. ఏ దేశంలో నైనా ఆర్మీ అంత ఘోరంగా వుంటుందని నేను ఇది వరకెప్పుడూ ఊహించలేదు. కంగారూలో వున్నది సైన్యంకాదు. తుపాకులు పట్టు కోవడం చాతైన ఓ దొంగల గుంపు, ఓ పర్ధకం

ప్రకారం, మెఱుపులా జరిగే ఆధునిక సైన్యం దాడికి వాళ్ళు తట్టుకో లేరు.''—అన్నాను.

''ఐమస్ట్ కాంగ్రాట్యు లేట్ యు కల్నల్ బాబీ! యుడిడ్ ఎ ఫైన్ జాబ్!''—అన్నాడు లుముంబా నవ్వుతూ నా వైపు చూసి,

''థాంక్యు!'' అన్నాను గ్లాస్‌లో స్కాచ్ పూర్తి చేస్తూ.

''కల్నల్ బాబీ! ఇరవై మంది సైనికుల సహాయంతో మీరు జనరల్ నిషాన్ భవానాన్ని స్వాధీనం చేసుకొని, కంగారూని స్వాధీనం లోకి తేగలనంటారా?''-అన్నాడు మెకెన్స్ సూటిగా,

''యస్! ఇటీజ్ పాజిబుల్! సరైన ఆయుధాలు, మందు గుండు, పథకంలోలా ఇరవై మందితో నేను ఆ పని చెయ్య గలను,''—

''ఎన్ని రోజుల్లో చెయ్యగలరు?''—

రోజులా? సారీ! రోజులో జరిగే పనికాదిది, కనీసం రెండు వెలల టైమ్ కావాలి?'' అన్నాను అతని అజ్ఞానానికి ఆశ్చర్య పోతూ.

''రెండు నెలలు ఎందుకు? ఇరవై మందికి ట్రైనింగ్ ఇవ్వడానికా?''—అడిగింది రసూలీ!

నేను మరో సిగరెట్ వెలిగించి వారందరి వైపూ క్షణంసేపు పరిశీలనగా చూశాను, ''నో మైడియర్ ఫ్రెండ్స్! ఆ ఇరవై మందికి నేనిచ్చే శిక్షణ ఏమీ వుండదు నాళ్ళందరూ ఇదివరకే అనేక యుద్ధాల్లో ఆరితేరిన సైనికులు—అంటే నాలాంటి మెర్సినరీలు' వాళ్ళను కలుసుకొని, సమీకరించడం పెద్ద పనికాదు. కాని మరో విషయం

మరిచి పోతున్నారు మీరు, యుద్ధానికి శిక్షణ పొందే సైనికులు ఎంత అవుసరమో పటిష్టమైన ఆయుధాలూ అంతే అవుసరం

అయుధాలు అంత తేలిగ్గా మనకు దొరకవు. ప్రపంచంలో గుర్తింపబడిన దేశమైతే తనకు కావలసిన అయుధాల్ని ఏ మిత్రదేశందగ్గరో, ఏ అగ్రరాజ్యం దగ్గరో, అప్పు మీదో, కాష్ టరమ్స్‌మీదో కొనుక్కుంటుంది. దానికి ఏ రకమైన అభ్యంతరం ఎదురుపెట్టలేరు. కాని యుద్ధాల్లో వుపయోగించే మారణాయుధాలు మాములు వ్యక్తులకు అమ్మరు. వాటిని సంపాదించటం పైగా మనకు కావలసిన అన్ని రకాలయిన ఆయుధాలు ఒకచోటే వుండవు. వున్నా అమ్మరు. అంచేత ఈ రెండు నెలల్లో దాదాపు నలబై రోజులు ఆయుధసేకరణకే సరిపోతుంది''— నా మాటలు వింటుంటే మిస్టర్‌లుముంచా తెల్లగుడ్లు చిత్రంగా మెరిసాయి.

"అయితే మనకు కావలసిన ఆయుధాలేమిటి ? వాటిని ఎక్కడ సంపాదించాలి?''—అన్నాడు మెకిన్స్ అతృతగా.

"సారీ ఫ్రెండ్! అయుధాలు ఎక్కడ దొరుకుతాయి, ఎలా దొరుకుతాయి, అనేది ట్రేడ్ సీక్రెట్. ఇక పోతే ఏ రకమైన ఆయుధాలు కావాలి అనేది మీ తరపున యుద్ధం చేసే కమాండరు చెపుతాడు. మీరు నన్నింకా మీ తరపున యుద్ధం చెయ్యమనలేదు ''— అన్నాను నవ్వుతూ.

మెడమ్ రసూల్ ఒక క్షణం చెయ్యి పైకెత్తింది. "ఆల్‌రైట్ కల్నల్ బాబీ! మీరు మా తరపున కంగారూను స్వాధీనం చేసుకొంటారా? ''—

"ష్యూర్ ! ష్యూర్ ! ''— అన్నాను ఉత్సాహంగా,' "నా రేటు మీకు తెలిసే వుండాలి ''—

" చెప్పండి !''—అన్నాడు మెకిన్స్.

మీా తరపున అన్ని పనులు నిర్వహించి, కంగారూను జయించడానికి మిగిలిన ఖర్చులుకాక నా ఒక్కడి జీతం......... వారానికి నాలుగువేల డాలర్లు అవుతుంది. ''—అన్నాను.

" మిగతా ఖర్చులు ఏమిటి? ''—

" ఆయుధాలు కొనడానికి డబ్బు, మిగతా మెర్సినరీలకు జీతాలు, ప్రయాణ ఖర్చులు మొ॥ ''—

" అంటే అంతా ఎంతవుతుంది? ''

మనసులోనే లెక్కలు వేశాను. " వన్ మిలియన్ ట్వెంటి థౌంజడ్ డాలర్స్ ! ''—అన్నాను చివరికి.

" మై గాడ్ ! పదిలక్షల ఇరవై వేల డాలర్లు ! ఆ నోట్లన్నిటితో ప్రసిడెంట్ పాలన్ తగలబెట్టోచ్చు''-అన్నాడు లుముంబా!

నవ్వాను నేను'' మై డీయర్ ఫ్రెండ్స్ ! నా జీతాన్ని మించి నేను ఒక డాలర్ ఎక్కువ తీసుకోనుబ్లాక్ మార్కెట్‌లో దొరికే ఆయుధాలు తక్కువ ఖరీదులో దొరకవు అలాగే మెర్సినరీలు చవగ్గా దొరకరు. ''—అన్నాను.

" కాసేపు ప్రక్క గదిలో కూర్చోండి ! మేము చర్చించుకోవాలి ''—అన్నది మేడమ్ రసూలీ.

నేను నవ్వుతూ ప్రక్క గదిలోకి నడిచాను. త్వరలో మలో యుద్ధం అనే భావం నరాల్లో ఏదో తెలియని ఉత్సాహన్ని పెంచుతుంది. అరగంట త్వరాత మళ్ళీ లోపలకు పిలిచారు నన్ను.

" ఆల్‌రైట్ కల్నల్ బాబీ ! మీషరుతులకు మేము అంగీకరిస్తున్నాము.

" రేపటినుండి అరవై రోజుల్లో కంగారూ దేశాన్ని స్వాదీనం చేసుకొని మాకు అప్పగించే బాధ్యత మీది. వెంటనే

పని ప్రారంభించండి. ఇకనుండి మెకిన్స్ తప్ప మేమెవరమూ మీకు కనిపించం. డబ్బు విషయం మెకిన్స్ చూస్తాడు. లెటజ్ విష్ అవర్‌సెల్వ్స్ సక్సెస్ ''—అన్నది. మేడమ్ రసూలీ నాతో చేయికలుపుతూ...

'' ఐ విష్ ది సేమ్ ''- అన్నాను నవ్వుతు. ఆరోజు మార్చి పధ్నాలుగవ తారీఖు.

5

'' ఆరోజు—మార్చి పదహారు—స్పెయిన్ దేశపు రాజధాని మాడ్రిడ్‌లోని పాలస్ హోటల్ రెస్టారెంట్‌లో సాయంత్రం ఆరుకావస్తోంది. వివిధ దేశాల్లోవున్న నా మెర్సినరీ మిత్రులు నలుగురికి వెంటనే బయలుదేరి నన్నిక్కడ కలుసుకోమని కబురు పెట్టాను.

దాదాపు పదంగుళాల పొడవున్న గ్లాసులోని షెర్రీని సిప్ చేసి టైమ్ చూసుకొన్నాను. అరయింది. బిల్లీమార్టిన్ నవ్వుతూ నా ముందుకొచ్చి కూర్చున్నాడు.

'' హి బాబీ ! లాంగ్ టైమ్ నోసీ ! '' నా చేతిని పట్టుకొని ఊపేస్తూ అన్నాడు.

ఈ నాలుగేళ్ళలో బిల్లీమార్టిన్ ఏమి మారలేదు. కాస్త సన్నబడ్డాడు అంతే. ఆరడుగుల పొడవు.వెడల్పయిన నుదురు సాఫీ జుట్టు' చిన్నకళ్ళు, చదరంగా వుండే దవడ ఎముకలు సూది ముక్కు, నవ్వుతు వున్నట్లుండే బిగించిన పెదిమలు... పందనయాపైసల అమెరికన్ బిల్లీమార్టిన్. కొరియా యుద్ధంలో కెప్టెన్‌గా మూడేళ్ళు వర్క్‌చేశాడు.

'' హౌ ఆర్‌యు బిల్లీ ! ''— అన్నాను ఆప్యాయంగా అతనిచేతిని నొక్కుతూ.

'' ఫైన్ ! ఏమిటి విషయం ! అర్జెంటుగా రమ్మని

కేబుల్ పంపించావు. "—అడిగాడు. బిల్లీ సిగరెట్ వెలిగిస్తూ...

"నాట్ దట్ ఫస్ట్! తొందరలేదు.! ఇంకా మనవాళ్ళ రావాలి...అందరూ వచ్చింతర్వాత చెపుతాను."—అన్నాను బేరర్‌కు మరో రెండు గ్లాసుల షెర్రీ తెమ్మని సైగ చేస్తూ.

"నో షెర్రీ! షెర్రీ తాగితే జ్వరం వస్తుందినాకు... విస్కీ ఫర్ మి!"—బిల్లీ నవ్వుతూ అన్నాడు.

"ఇంకెవరు వస్తున్నారు? ఎనీ యాక్షన్?"—

"యొజాస్కీ, డాబు, మార్క్...వస్తున్నారు. ఇక యాక్షన్ అంటావా...దే రీజ్ ప్లెంటీ అఫ్ ఇట్"—అన్నాను నవ్వుతూ...

పోలండ్ నుండి మొజాస్కీ, లండన్ నుండి మార్క్ సింప్సన్ వచ్చేప్పటికి పన్నెండు దాటింది. నా హోటల్ రూమ్‌లో నలుగురం సమావేశం అయ్యాము. లైలోజీ నుండి డాబూ అబ్రహామ్ రేపటిగ్గాని రాలేనని కేబుల్ పంపించాడు. చేతిలో టైమ్ ఎక్కువ లేదు గనుక వెంటనే ఎవరి పనులు వాళ్ళకు అప్పగించదలచుకొన్నారు.

"ఫ్రెండ్స్! థాంక్యూ వెరీమచ్! కబురుపెట్టగానే వచ్చినందుకు కృతజ్ఞుణ్ణి. టైమ్ వేస్ట్ చెయ్యడం అనవసరం గనుక ఉపోద్ఘాతం లేకుండా చెపుతున్నాను. వారానికి రెండు వేల డాలర్ల జీతం మీద రెండు నెలల పాటు పని చెయ్యడం మీకిష్టమేనా?"—అన్నాను.

ఏంపనో వాళ్ళకు నేను వేరే చెప్పనక్కరలేదు. "ఎక్కడ? వివరాలేమిటి?"—అడిగాడు మార్క్.

"సారీ! ఇటీజ్ సీక్రెట్! చివరివరకు చెప్పను!"—

"అంత రహస్యమా?"—

"అవును! ఇష్టంలేని వాళ్ళ మీ ఖర్చులు, ఎలవెన్స్

తీసుకొని ఈ క్షణమె వెళ్ళిపోవచ్చు. !"–

గదిలో రెండు నిమిషాలపాటు నిశ్శబ్దం అలుముకుంది. చివరికి అందరూ మౌనంగా తలలు వూపారు. వారానికి రెండు నేలు మామూలుగా ఇచ్చేదానికన్న రెట్టింపని వాళ్ళకు తెలుసు.

"థాంక్స్! యాక్షన్ సరిగ్గా ఈ రోజునుండి రెండు నెల ల్లోపల మొదలవుతుంది. ఈలోగా మీరు ముగ్గురూ చెయ్య వలసిన పనులు కొన్ని వున్నాయి. ఇన్‌స్ట్రక్షన్ వివరంగా మీకు తరవాత చెపుతాను."–ఎవ్వరూ మాట్లాడలేదు. నిశ్శబ్దంగా సిగరెట్లు పీలుస్తూ వుండిపోయారు.

బల్లమీది బ్రీఫ్‌కేస్ తెరచి మూడు వందల డాలర్ నోట్ల కట్టలు బయటికి లాగాను. ముగ్గురి ముందు మూడు పెట్టాను.

"అవి ఒక్కొక్కరికి రెండు వారాల జీతాల అడ్వా న్సులు..." అన్నాను. ముగ్గురూ మౌనంగా వాటిని లోపల పెట్టుకొన్నారు.

"రైట్! ఫస్ట్ బెర్ట్! నీవు ఉదయమే ఫస్ట్ ప్లేన్‌కి గ్రీస్ వెళ్ళాలి. పదిరోజుల్లోపున వర్కింగ్ కండిషన్లో వున్నది. కాని పాతదైన ఒక ఓడని కొనాలి. నువ్వు అన్నీచేసి పెట్టిం తరవాత నేను వచ్చి పేమెంటు చెల్లిస్తాను. పాతది, అనుమానం రాకుండావుండేది, కానీ తుఫానులనైనా తట్టుకొనే శక్తిగలది మన్నైనా, నలభై మంది పట్టేదయితే చాలు. వీటికయ్యే ఖర్చులు ఎయిర్‌పోర్ట్‌లో 'ఎయిర్ ఫ్రాన్స్' కౌంటరులో వుంటాయి అన్నాను.

"మొజార్స్కీ! నీవు మనకు కావలసిన ఆయుధాల విషయం చూడాలి. యుగోస్లావియా మార్కెట్‌లో 'బజూకా' రాకెట్లు, గ్రెనేడ్ లాంచర్లు, గ్రెనేడ్లు కొనాలి."–

"ఏవేవి ఎన్నికావాలి? యూజర్ సర్టిఫికేట్ ఎవరి స్తారు?"—అన్నాడు మొజాస్కీ.

"బజూకాలు ఓ ఇరవై కావాలి. గ్రెనేడ్ లాంచరు ఓ అర డజను గ్రెనేడ్స్ రెండుఫుల్ బాక్స్‌లు. బెల్‌గ్రేడ్ ఆర్మనెంట్ స్టోర్స్‌లో దొరుకుతాయని నీకు తెలుసు. ఎండ్‌యుజర్స్ సర్టి ఫికేట్ మరో వారం రోజుల్లో నీకు పంపిస్తాను. ఏ విషయం నాకు వెంటనే తెలియాలి"—

"ఓకే!"—అన్నాడు మొజాస్కీ.

"రైట్! నౌ మార్క్! నువ్వు ఇటలీ వెళ్ళాలి, సెకండ్ వరల్డ్‌వార్ తాలూకు జర్మన్ 8 యమ్. యమ్. మెషిన్‌పిస్టల్స్ ఇంకా మార్కెట్‌లో వున్నాయని నీకు తెలుసు. మనకో వంద కావాలి. అమ్యునేషన్‌తో సహా డెలివరీ నేపుల్స్‌లో ఇవ్వాలి. ఇవె నీ పని"—మార్క్ సింప్సన్ మౌనంగా తలవూపాడు.

"ఓకే ఫ్రెండ్స్! మీరందరూ ఉదయమే బయలుదేరి వెళ్ళిపోండి. పదిరోజుల్లోపల నాకు ఈ విషయాలు తెలియ జేయాలి. ఎవ్వరికి ఈ విషయం తెలియకూడదు. అంతా రహ స్యంగా జరిగిపోవాలి. ఎవరడిగినా మీరు కేవలం ఏజంట్లుగానే వ్యవహరిస్తున్నామని చెప్పండి. మీదగ్గర నుండి రిప్లయిస్ రాగానే నేను ఎమౌంట్‌తో వచ్చి మిమ్మల్ని కలుసుకొంటాను. మీ రిప్లయిలు మాడ్రిడ్‌సెంట్రల్ పోస్టాఫీసుకు 'జానీస్మిత్' పేరున వ్రాయండి. స్టాండర్డ్ పి వన్ కోడ్ వాడండి. ఎనీ డౌట్స్? "—అన్నాను.

ఎవ్వరూ మాట్లాడలేదు.

"రైట్! గుడ్‌లక్!"—అన్నాను లేచి నిలబడుతూ.

6

ఉదయమే బ్రెక్‌ఫాస్ట్ చేసి ఒక్కసారి ఇంతవరకూ చేసిన

పనుల్ని నెమరువేసుకున్నాడు. అప్పుడే ఆరవై రోజుల్లో రెండు రోజులు అయిపోయాయి. సరిగ్గా ఈరోజునుండి యాభై ఎని మిదవ రోజునకాంబోలో ప్రెసిడెన్షియల్ పాలస్ స్వాధీనం చేసు కోవాలి. ఈ రోజు మార్చి పదిహేడు. మార్చి 27కల్లా వాళ్ళ ముగ్గురి దగ్గర్నుండి జవాబు వస్తుంది. ఏప్రిల్ ఇరవై లోపున అన్ని వ్యవహారాలు పూర్తిచెయ్యాలి. స్పెయిన్ నుండి కంగారూ ఓడమీద వెళ్ళడానికి కనీసం ఇరవై రోజులు పడు తుంది. అంటే మే పదికల్లా కంగారూ సరిహద్దుల్లో వుండాలి. ఆ అయిదు రోజులు సెక్యూరిటీ టైము. ఏ కారణాల వల్ల నయినా ఆలస్యం జరిగితే ఈ అయిదు రోజులు సేఫ్టీమార్జిన్ గావుంటాయి.

టెలిఫోన్ మ్రోగింది. ఎయిర్‌పోర్టునుండి డాబా అబ్రహామ్ ఫోన్ చేశాడు. వెంటనే హోటల్‌కు రమ్మని చెప్పాను.

డాబా అబ్రహామ్ ఆఫ్రికన్ అని అతని నీగ్రోయిష్ ముఖ లక్షణాలు చూస్తే అర్థమవుతుంది. కాంగో యుద్ధంలో నాకమాండ్‌లో సెకండ్ లెఫ్టినెంట్‌గా వుండేవాడు. ఆరడు గుల నాలుగంగుళాలు పొడుగు విశాలమైన బాడి కండలు తిరి గిన శరీరం ఇచ్చిన ఆజ్ఞను తు. చ. తప్పకుండా నేర్పుగా, చురుగ్గా చేసుకుపోగల ప్రజ్ఞవుంది డాబాకు. కాంగో యుద్ధం అయిపోయింతరావాత, కుచియాలోనూ, నికియాలోనూ, వొడి షియాలోనూ నూనెగనుల కంపెనీలకు, వజ్రాలగనులకూ, ప్రయివేట్ అర్మీలు తయారుచేసి, వాళ్ళకు ట్రైనింగ్ ఇస్తు న్నాడు. గదిలోకి రాగానే నవ్వుతూ స్మార్ట్‌గా సెల్యూట్ చేశాడు నాకు.

"హలో కల్నల్! ఏమిటి హడావిడి? మళ్ళీ యుద్ధమా?" అన్నాడు జబ్బలు చరుచుకొంటూ నా

ముందున్న సోఫాలో కూలబడుతూ.

"అవును!"—అన్నాను షెర్రీపోసి అందిస్తూ.

"ఫైన్ థాంక్యూ!"—అన్నాడు డ్రింక్ అందుకొంటూ

డ్రింక్ తీసుకొంటూ విషయాన్ని చెప్పాను. మిగిలిన వాళ్ళకు చెప్పినట్లే. రెండు వారాల జీతం తీసి అతని ముందు పెట్టాను.

"అయామ్ రడీ!"—అన్నాడు నోట్లను ప్యాంటు జేబు లోకి తోసేస్తూ.

"రైట్ డాబూ! నువ్వు చేయాల్సిన పని ఒకటుంది. నీవు తప్ప ఎవరూ చేయలేరు. కనుకే నీకు అప్పగిస్తున్నాను. మనతో పాటు ఆపరేషన్లో పాల్గొనడానికి ఓ పదిహేను మంది సురక్షితులైన సైనికులు కావాలి. ఆఫ్రికన్లయితే మరీమంచిది. నీ ప్రయివేట్ ఆర్మీలో మనకు పనికొచ్చేవాళ్ళను తీసుకురాగలవా?"—

డాబూ నా వైపు నవ్వుతూ చూసాడు. అతని నల్లని ముఖంలో తెల్లని పళ్ళు చిత్రంగా కనిపిస్తున్నయ్.

"నో ప్రాబ్లమ్! జీతం ఎంత?"—

"మే ఫస్ట్‌కు వాళ్ళు మనకు కావలసి వుంటారు. అప్పటినుండి మూడు వారాలు. మూడు వారాలకు త్రీ థౌసండ్... ప్లన్ పని సక్సెస్ అయితే మీకు రెండువేలు బోనస్. పేమెంటు డాలర్లలో..."—

"ఆ రేటున కొన్నివందల మందిని తేగలను!"—అన్నాడు నవ్వుతూ.

"ఐ వాంట్ ఓన్లీ ది బెస్ట్! కమాండ్‌కు లోబడే వాళ్ళే కావాలి"—

"డాబూ ట్రైయినింగ్ అంతా తేలిగ్గా చూడకు కల్నల్!" —అన్నాడు డాబూ నవ్వుతూ.

"నెవర్‌మైండ్! వాళ్ళకు అడ్వాన్సులు ఇవ్వడానికి కావలసిన డబ్బు, నీ ఖర్చులకి రెండ్రోజుల్లో నైరోబి బాంక్‌లో వుంటుంది. మనిషికి అయిదొందల చొప్పున అడ్వాన్సు ఇయ్యి. నే ఒకటికి నైజీరియాలోని 'లాగోస్'రేవులో అందర్నీ సిద్ధం చెయ్యి."—అన్నాడు మనసులోనే లెక్కలు వేసుకొంటూ.

డాబూ అబ్రహామ్ వెళ్ళిపోయాక టాక్సీ తీసుకొని మాడ్రిడ్ డ్రెస్‌మేకర్స్ స్ట్రీట్‌కు వెళ్ళాను. ఆర్మీ అండ్ నేవీ స్ట్రీట్ మధ్యలో ఓ పెద్ద బిల్డింగులో వుంది. షాపులోకి వెళ్ళి తిన్నగా మెనేజరు రూమ్‌లోకి వెళ్ళాను.

"ఈ సైజుల్లో ఓ వంద ఖాకీయూనిఫారమ్‌లు కావాలి. ఓ నలభై హేట్స్ ఫరేషేడ్, నలభై జతల బూడ్సులు, బెల్టులు కావాలి"—అన్నాను లిస్ట్ అతని ముందు పెడుతూ.

నేనిచ్చిన పొడుగాటి లిస్ట్ చూడగానే అతనికి నా మీద ఎక్కడ లేని గౌరవం పుట్టుకొచ్చింది. అతివినయంగా నన్ను పలకరించడం మొదలుపెట్టాడు.

"ఇవన్నీ మాదగ్గర రడీమెడ్‌గా వున్నాయి సార్! వెంటనే తెప్పిస్తాను!"—అన్నాడు.

"నో! నాకు ఆర్డర్‌మేడ్ కావాలి! స్పెషల్ స్టిచ్చింగ్ విత్ ఎక్స్ట్రా పాకెట్స్. షర్ట్‌ఛాతికి, బుజాల దగ్గరా డబుల్ లైనింగ్ వేసి కుట్టాలి"—అన్నాను.

"ష్యూర్ సర్! కాని ఖరీదు కాస్త ఎక్కువవుతుంది,"—

"నెవర్‌మైండ్! ఎప్పటిలోగా ఇవ్వగలరు?"

"హోమ్ డెలివరి కావాలా? లేక మీరేవచ్చితీసు కెళతారా?

"నో...నేను మళ్ళీరాను. పదిరోజుల్లో మొత్తానికి నీ

బాంక్‌లో డబ్బు కట్టేస్తాను. ఏప్రిల్ ఇరవైకల్లా ఫ్రాన్స్‌లోని మెర్సెల్లీడ్ పోర్టుకు వాటిని పంపించాలి. ''–

మేనేజరు నా వైపు ఆశ్చర్యంగాచూసాడు. '' అలాగేసర్''– అన్నాడు వినయంగా.

అక్కడనుండి బాంక్‌కువెళ్ళి, తరవాత తిన్నగా ఎయిర్ పోర్ట్‌కు వెళ్ళాను. రెండుగంటలకు ఎయిర్ ఫ్రాన్స్ కార్‌వెల్లీ సర్విస్ వుంది ఫ్రాన్స్‌కు. ఒక ఫస్ట్‌క్లాస్ టికెట్ బుక్ చేసుకొని రెస్టారెంట్‌లోకి వెళ్ళి కూర్చున్నాను. ఆలోచిస్తూంటే మే 15కి పనులన్నీ చెయ్యగలనా అని అనిపిస్తోంది.

ఫ్రాన్స్ చేరుకొనేప్పటికి అయిదయింది. ఎయిర్‌పోర్ట్ నుండి తిన్నగా పారమౌంట్ స్ట్రీట్‌కి వెళ్ళాను.

'డి ఫ్రాంకొ బాట్స్, – నే నాగిన బిల్డింగ్ ముందు కట్టిన బోర్డుమీద పెద్ద పెద్ద అక్షరాల్తో వ్రాసివుంది. స్వింగ్‌డోర్సు తోసుకొని లోపలకు వెళ్ళాను.

పెద్ద ఎయిర్ కండిషన్‌హాలు... కాళ్ళక్రింద కాశ్మీర్ ఉన్నితివాసీ మెత్తగా తగుల్తోంది. హాలు గోడల చుట్టూ ప్రత్యేకంగా అమర్చిన స్టాండ్లమీద రకరకాల మోటారుబోట్ల మినియేచర్ మోడల్సు పెట్టివున్నాయి.

''కెన్ ఐహెల్ప్‌యు మాంసుయర్?''– అన్నాడోవ్యక్తి నాముందుకు వచ్చి.

''ష్యూర్! మీడియం సైజ్‌లో, వేగంగాపోగల బోట్ కావాలి!''– అన్నాను.

ఓ మూలగావున్న బోట్ మోడల్సు దగ్గరకు తీసుకెళ్ళాడు నన్ను.

''దిసీజ్ ప్రాకొస్టార్ 202 మోడల్, మీడియంసైజు. పదిహేను అడుగుల పొడవుంది. తేలిగ్గా ఎనిమిదిమందిని ఎకామ

డేట్‌చేస్తుంది. ఇంజన్— మెర్సిడిస్ పోర్‌హార్స్ పవది డ్రైవింగ్ కాబిన్‌లోను, సెలూన్‌లోనూ రెండు స్లీపింగ్ బంక్సు కూడా వున్నాయి...''— అన్నాడు.

''నో! నాకు అవుట్‌బోర్డ్ ఇంజన్ వున్న బోట్ కావాలి. సెలూన్ అక్కరలేదు· ఇంజన్ ఎక్కువ సౌండ్‌రాగూడదు. అండర్‌వాటర్ సౌండ్ మఫ్‌లరీలు ఫిట్‌చేసి వుండాలి,''— అన్నాను.

''ఓ యస్! అయితే ఇలారండి!''— అని మరో మోడల్ దగ్గరకు తీసుకెళ్ళాడు ''జెనిత్ 1200— లేటెస్ట్ మోడల్ లైట్ మోటార్‌బోట్... కాని మీడియంకాదు. చిన్నది. అయిదుగురికన్న ఎక్కువ పట్టరు''—

నేను బోట్‌మోడల్ వంక పరీక్షగా చూశాను. చాలా సింపిల్‌గావుంది. అంతా డ్యూరబుల్ ప్లాస్టిక్‌తో చేసినది. ఎక్కడ కొయ్యనాడలేదు. బిన్నచుక్కాని, పుట్‌బోర్డ్ మీద ఇంజన్‌కు పెట్టివున్నాయి. డ్రైవరుసీటుకాక బాడీలో మరొక నాలుగు సీట్లువున్నాయి.

'' ఇంజన్ పెర్‌ర్మెక్స్ ఎలావుంటుంది?''—

''ఎక్సలెంట్! క్రిబ్లర్‌త్రా పాయింట్‌ఫైన్. అండర్ వాటర్ ఎగ్జాస్ట్‌లు, సౌండ్‌మఫ్‌లరీలు అమర్చివున్నాయి''— అన్నాడు అతను.

''ధరఎంత?''—

''టెన్‌థౌసండ్ డాలర్స్,''— అన్నాడతను ఎంతో కారు చవకయినట్లు.

''డెమాన్‌స్ట్రేషన్ ఇవ్వగలరా?''— అడిగాను.

సెల్స్‌మెన్ ముఖం దీవిటిలా వెలిగింది. ''ష్యూర్‌సర్! మీకు ఎక్కడ డెలివరీ కావాలి?''—

"మేర్సెల్లీస్‌లా! ఎప్రిల్ ఇరవై కల్లా కావాలి,"—

"తప్పకుండాసార్! గివ్‌యువర్ బాంక్‌రిఫరెన్స్"— అన్నాడతను నన్ను లోపల ఆఫీస్‌లోకి తీసుకెళుతూ...

"డోన్ట్‌వర్రీ! డిమాన్ స్ట్రేషన్ ఏర్పాటు చెయండి వెంటనే"— అన్నాను కుర్చీలో కూలబడుతూ...

రెండు గంటల తర్వాత జినిత్ 1200 మీటర్ బోటుకు ఆర్డరిచ్చి బయట పడ్డాను.

7

"హలో కల్నల్! ఎంతవరకూ వచ్చాయి మీఏర్పాట్లు?"— అడిగాడు మెకిన్స్ నవ్వుతూ.

"దాదాపు పూర్తయినట్లే! రేపు బయల్దేరుతున్నాము కంగారూకు. నేను సేకరించమన్న విషయాలు తెలుసుకున్నారా?"— అడిగాను సిగరెట్ వెలిగిస్తూ.

సమాధానంగా నవ్వి తలవూపి బ్రీఫ్‌కేస్‌లోనుండి కొన్ని కాగితాలు బయటకు తీసివారికిచ్చాడు.

కాంబోలో నైట్‌లైఫ్ ఏమీవుండదు. వున్న ఒక్కనైట్ క్లబ్‌ని, వేశ్యాగృహాల్ని సైనికులు, ప్రభుత్వాధి కారులు తప్ప ఎవ్వరూ ఉపయోగించరు. రాత్రి పన్నెండు దాటింతరువాత పాలస్ కాపలాసైనికులు, ఆర్మీహెడ్ క్వార్టర్స్ సెంట్రీలు తప్ప ఎవ్వరూ మేలుకొనివుండరు."

"గుడ్! వెరీగుడ్!"— అన్నానుతలవూపుతూ.

"మరి పాలస్‌మీారు స్వాధినం చేసుకొన్నట్లు మాకెలా తెలుస్తుంది?"—

"పాలస్ స్వాధీనం చేసుకోగానే, పాలస్‌తోపాటు అక్కడ వున్నరేడియోస్టేషన్ కూడా మావశమవుతుంది అనే విషయం

మరిచిపోకండి. జనరల్ నిషాన్‌ను బందీచేయగానే కంగారూ రేడియోలో షార్ట్‌వేవ్ తర్టీపాయింట్ ఫైవ్‌మీదడాక్టర్‌రసూలీ ఆధ్వర్యంలో విప్లవకారులు రాజ్యాధికారం హస్తగతం చేసుకొన్నారని ప్రకటిస్తాము. అలాకుదరక పోతేమాషిప్‌లోవున్న రేడియో ద్వారా అదేవేవ్‌లెంగ్త్ మీద మెసేజ్ ట్రాన్స్మిట్ చేస్తాము.''–

''వెల్! మే పద్నాలుగు అర్ధరాత్రి దాటిన దగ్గర నుండి మెసేజ్‌కోసం ఎదురు చూస్తూ జాంబియా పోర్టులో వుంటాము. మీ మెసేజ్‌అందంగానే చార్టర్డ్ ఎయిరోప్లేన్‌లో వెంటవే బయలు దేరి వచ్చేస్తాము''–

''ష్యూర్!''– అన్నాను సిగరెట్ ఆర్పేస్తూ.

''గుడ్‌లక్ అండ్ గ్రాండ్‌సక్సెస్!''– అన్నాడు మెకిన్స్ లేచినిలబడి చెయ్యి చాపుతూ. ఆరోజు ఏప్రిల్ పందొమ్మిది!

8

ఫ్రాన్స్‌లోని మెర్సెల్లీస్ రేవునుండి ఐ.యస్. జిబ్రాల్టర్ బయలు దేరేప్పటికి చీకటి పడడం మొదలు పెట్టింది.

ఐ. యస్. జిబ్రాల్టర్ ఒక గ్రీస్‌షిప్పింగ్ కంపెని నౌక. ఓర్లీ దాన్ని మూడులక్షల డాలర్లకు కొన్నాడు. పైకిపాతగా, ముప్ఫైఏళ్ళక్రితం మోడల్‌లా కనిపిస్తోన్నా. ఇంజన్‌ను ఎప్పుడగా సరైన పద్ధతిలో మెయిన్‌టైన్ చేయడంవలన, ఏట్రబుల్ లేకుండా కదుల్తుంది. మాక్సిమమ్, పన్నెండ్ నాట్స్ స్పీడు వస్తోంది, కంగారూను ఇరవై రోజుల్లో చేరుకోవడానికిఅమాత్రం వేగంవున్న ఓడ చాలుమాకు.

ఓడ ప్రక్కలమ్మటె నేను కొన్నఅయిదుజెనిత్ 1200 మోటారు బోట్లు కట్టేశాము. డబ్బుకోసం ఏపనయినాచేసే కెప్టెన్‌జార్జ్ మాకుదొరకడం ఓరకంగా అదృష్టమని చెప్పాలి.

ఎక్విప్‌మెంట్ అంతా లోడ్‌చేసింతరువాత జయప్రదంగా బయలుదేరాము.

"డాబా ఎక్కడ కలుసుకొంటాడు మనల్ని?"— అడిగాడు మొజాస్.

"లాగోస్‌లో!"— అన్నాను నవ్వుతూ.

"మై గాడ్ నైజీరియా అన్నమాట?"— అన్నాడు మార్క్ ప్రశ్నార్థకంగా.

"నో! స్టిల్ ఇటిజె సీక్రెట్! డెస్టినేషన్ అప్పుడే చెప్పను లాగోస్‌లో డాబా మరో పదిహేను మంది బ్లాక్ సోల్జర్లతో వస్తాడు. అంతే!"—

ఓడ లాగోస్ చేరుకొనేప్పటికి దాదాపు పన్నెండు రోజులు పట్టింది. మే మూడవ తారీఖు ఉదయం నైజీరియా సముద్ర జలాల బయట లంగరువేశాము. మొజాస్ ఓ మోటారుబోట్ తీసుకొని రేవులోకి వెళ్ళాడు. దాదాపు రెండుగంటల తరువాత నలుగురు నీగ్రోసైనికులతో తిరిగొచ్చాడు. ఆ తర్వాత ట్రిప్‌లో మూడుబోట్లూ పంపించి డాబాతోసహా మిగిలినసైనికుల్నందర్నీ జిబ్రాల్టర్‌లోకి తీసుకొచ్చేశాము. సంఖ్య పెరిగిన కొద్దీ ఓడ కళకళ లాడుతుంది.

"పర్మిట్ లేకుండా వీళ్ళందర్ని బయటకు తేవడానికి పోర్ట్‌కంట్రోలర్‌కి మనిషికి వందడాలర్ల చొప్పున లంచం ఇవ్వాల్సి వచ్చింది!"— అన్నాడు డాబా నవ్వుతూ.

వెంటనే లంగరు ఎత్తి ప్రయాణం మొదలుపెట్టాము. ఓడ కెప్టెన్ జార్జికి కూడా మేము ఎక్కడికి వెళ్ళాలో చెప్పలేదు నేను. ఆఫ్రికాతీరంవెంటే, తీరానికి నలభైమైళ్ళ దగ్గరిగా పోనిస్తూవుండమని చెప్పాను. ప్రతి నాలుగ్గంటలకు ఏప్రాంతంలో వున్నదీ తెలియజేయమని చెప్పాను.

మే పదవతారీఖు; కంగారూ ఇంకో రెండువందల మైళ్ళలో వస్తుందని అంచనా వేశాను. ఇంతకాలం అందరూ ఓడమీద సుఖంగా విశ్రాంతి తీసుకొన్నారు. తెచ్చిన ఆయుధాలను పరీక్షించి, కాస్త ఆ వచ్చిన సైనికుల శక్తియుక్తులు తెలుసు కోవాలిక. తనసైనికుల బలాబలాలు తెలియని నాయకుడికి అపజయం తప్పదనే యుద్ధ ధర్మం నేను మరిచిపోలేదు. అందుకే ఓడను నడిసముద్రంలో ఆపించి అందర్నీ సమావేశ పరిచాను. ఓడ సిబ్బంది తప్ప అందరూ పోర్ట్‌డెక్ మీదకు వచ్చారు.

కాకియూనిఫాంలో సైనికులందరూ అటెంషన్‌లో నిల బడ్డారు. అందరికన్నాముందు సీనియర్ ఆఫీసర్ బిల్లీమార్టిన్ నిలబడ్డాడు. బిల్లీవెనకాల వరసగా డాబూ, మొజాస్కీ, మార్కో లు నిలబడ్డారు. వాళ్ళ ముగ్గురి వెనకా పదిహేను మంది నీగ్రో సోల్జర్సు నిలబడ్డారు. కమాండింగ్ ఆఫీసర్ స్థానంలో వాళ్ళకు ఎదురుగా నేను నిలబడ్డాను. కంగారూ రాజ్యభవిష్యత్తు మా ఇరవై మంది చేతుల్లో వుందంటే చాలా మంది నమ్మలేరు.

బిల్లీమార్టిన్ స్టెంగై రిపోర్ట్ ఇచ్చింతరువాత, సైనిక వందనం జరిగింది. తరువాత మిగతా వాళ్ళనుద్దేశించి మాట్లాడాను నేను. కొన్నికారణాలవల్ల మేము ఎక్కడికెళు తున్నామో ప్రస్తుతం చెప్పలేననీ, బహుశా రెండురోజుల్లో ఎక్కడ యుద్ధంచేయాలి, ఎలాచేయాలి, పథకం ఏమిటో చెపుతానని చెప్పాను. తరువాత చాలాసేపు ఆయుధాల టెస్టింగ్‌తో గడిచిపోయింది.

ఆఫీసర్లతోసహా సైనికులందరికీ తలా ఒక మెషిన్ పిస్టల్ ఇచ్చాను.

జర్మన్ మాసుయర్ ఆటోమాటిక్ ఎయిట్ ఎమ్. ఎమ్.

మెషన్ పిస్టల్, చిన్నసైజు మెషిన్‌గన్ లాంటిది. గురిచూసి కాల్చడానికి, మోసుకెళ్ళడానికి చాలా అనువుగావుంటుంది. అయిదువందల మీటర్లవరకూ గురిచూసి కాల్చొచ్చు. ఎఫెక్టివ్ రేంజ్ ఒక కిలోమీటరు.

అందరూ ఆయుధాలు వుపయోగించడం తెలిసినవాళ్ళు కావడంవలన సైనికులకు ట్రైనింగ్ ఇవ్వడానికి పెద్ద కష్టమేమీ కాలేదు. పైగా రికాయిల్‌లెస్‌గన్ కావడంవలన గురిచూసి కాల్చడం కష్టమేమీకాలేదు. కాని ఆయిల్ డ్రమ్ముల్ని ఓడ డెక్‌చివర నిలబెట్టి వాటి మీద టార్గెట్ ప్రాక్టీస్ చేశాము. నాలుగైదు మాగజైన్ల గుళ్ళు కాల్చేప్పటికి దాదాపు అందరికీ గన్ ఎలా హాండిల్ చెయ్యాలో అర్థమయి పోయింది.

తర్వాత గ్రెనేడ్‌లాంచర్లు డెక్‌మీద అరేంజ్‌చేశాము. రెండు ఆయిల్ డ్రమ్ముల్ని నీళ్ళలోకి తోసి ఓడనుండి దాదాపు అయిదు వందల గజాలవరకూ కొట్టుకెళ్ళేట్లు చేశాము. గ్రెనేడ్‌లాంచర్లు ఉపయోగించడంలో మార్క్ గొప్ప ఎక్స్‌పర్టు. తనతోపాటు సహాయానికి మరో ఇద్దరు నీగ్రో సైనికుల్ని తీసుకొన్నాడు.

గ్రెనేడ్‌లాంచరు చూడ్డానికి మోటారు స్పేర్‌వీల్‌మీద మూడంగుళాల వ్యాసంగల నీటిగొట్టం బిగించినట్లు వుంటుంది. గ్రెనేడ్లను ఈ గొట్టంలో వేసి ఫిరంగి గుళ్ళలాగా కాలుస్తారు దూరంనుండి శత్రువుల మీదకు. గ్రెనేడ్లు విసరడానికి ఇది బాగా ఉపయోగపడుతుంది.

దూరానికి సరిపడా లాంచింగ్ ట్యూబ్‌ని అడ్జెస్ట్ చేసి పుష్‌హాండిల్ నొక్కాడు. జుయ్‌మన్న శబ్దం వచ్చింది. మార్క్ సిప్సన్ ప్రయోగించిన మొదటి గ్రేనేడ్ ఆయిల్ డ్రమ్ముకు సరిగ్గా మధ్యలో పడింది. పెద్ద శబ్దంతోపాటు ఆయిల్ డమ్ము

క్షణాల్లో కనుమరుగయి పోయింది.

చూస్తున్న అందరూ ఉత్సాహంగా చప్పట్లుకొట్టారు.

''వెల్‌డన్ మార్క్! కెప్టన్!''— అరిచాను వుత్సాహంగా.

మార్క్, మిగిలిన ఇద్దరు స్క్రీగాలు కలిసి మరో పాతిక గ్రెనేడ్లు కాల్చారు.

'జాజూకా' రాకెట్లు చిన్న సైజు సర్‌ఫేస్‌టు, సర్‌ఫేస్ ఎటాక్ రాకెట్లు శత్రుస్థావరాన్ని గురిచూచి కాల్చడానికి క్షణాల్లో భస్మీపటలం చెయ్యడానికి చాలా అనువుగావుంటాయి. దాదాపు పదమూడంగుళాల వ్యాసం కలిగివుంటుంది మధ్యలో కొనలో నైట్రోగ్లిజరిన్, పాదరసం కలిసిన ద్రవం వుండడం వలన టార్గెట టార్గెట్ కు తగలగానే అవస్తువు తునాతున కలయి నామరూపాలు లేకుండా పోతుంది. మామూలుగా యాంటీటాంక్ వెపన్‌గా వుపయోగిస్తారు వీటిని.

మొజాస్కీ నవ్వుతూ నాలుగురాకెట్లను లాంచింగ్ పాడ్ల మీద అమర్చాడు.

మొదట మాక్సిమమ్‌రేంజ్ టెస్ట్‌చేద్దాం— అన్నాడు లాంచింగ్ పాడ్ నుడెక్ మట్టానికి నూట అరవై డిగ్రీల కోణంలో బిగిస్తూ.

మొజాస్కీ ఎప్పుడు లాంచిచే వీల్ త్రిప్పాడో తెలియదు మాకు స్ర్ మన్నధ్వని, పాడ్‌మీద ఎర్రమంట, తెల్లనిపొగకని పించాయి. అరనిమిషం గడిచింది, దాదాపు రెండు కిలోమీటర్ల అవతల పెద్ద ప్రేలుడు ధ్వని వినిపించింది.

''వెరీఫైన్''— అన్నాడు మొజాస్కీ నవ్వుతూ...

మీరు రెండు రోజాలు ఇలాగే టార్గెట్‌ప్రాక్టీస్ చేసిం తరువాత మళ్ళీ బయులు దేరాము. బయులుదేరిన అరగంటకి అందర్నీ షిప్‌సెలూన్‌లో సమావేశపరచి మేము ఎక్కడికి వెళ్ళు

తున్నది, ఎందుకు వెళ్ళుతున్నది చెప్పాను.

అందరి ముఖాల్లో ఒకక్షణం ఆశ్చర్యం కనిపించింది.

"కాంబో ఇంకా నూట ఎనభై మైళ్ళువున్నది. పదిహేను కన్నాముందే మనం అక్కడికి చేరుకొంటాము"— కెప్టెన్ బార్బ్స్,

"అవును. పదిహేనువరకూ కాంబోరేవును తిన్నగా సముద్రంలో నలభై మైళ్ళ దూరంలో లంగరువేసి వుందాము. సమశీతోష్ణ ప్రదేశంలోనుండి వచ్చినమనం, కాస్త ఆ వేడి ప్రదేశానికి అలవాటు పడాలి. సరిగ్గా పదిహేనున మనం దాడి ప్రారంభించాలి... అంటే పధ్నాలుగు అర్ధరాత్రిదాటింతరువాత" అన్నాను ఉత్సాహంగా జబ్బలు విరుచుకొంటూ.

9

"ఇదీ పథకం!"— అన్నాను కాంబోను వశపరుచుకోవడానికి నాసైనిక్య వ్యూహాన్ని వాళ్ళనలుగురికీ వివరించిముగిస్తూ.

"ఫాంటాస్టిక్!"— అన్నాడు ఓల్ల...

"నో! ప్రాక్టికల్! నో! మీగడియారాలు సరిగ్గా దిద్దుకొండి ఎనిమిదిన్నర అయ్యింది."— అన్నాను

వాళ్ళు నలుగురూ తమ వాచీల్ని సరిదిద్దుకొన్నారు. మళ్ళీ గుర్తుపెట్టుకోండి. ఒంటి గంటలల్లా మనం మోటార్ బోట్లలో బయలు దేరాలి. మినిమమ్ స్పీడ్. ఏమాత్రం శబ్దం రాకూడదు. రెండు గంటలకల్లా కాంబోరేవు ఒడ్డుకు చేరుకోవాలి.

మొజాస్కీ! నీవు బోటుదిగిన వెంటనే నీ రాకెట్ లాంచింగ్ పాడ్ అమర్చుకొని రడీగావుండు. మార్క్! నీవుకూడా కాస్త ఊలోకినడవాలి. రేవు ప్రక్కనే నడిస్తే ఓ అరమైలు దూరంలో కాస్త ఎత్తయినదిబ్బ మీదకట్టిన ఓ పాడుబడ్డ భవనంవుంది. నీ నాలుగు గ్రెనేడ్లాంచర్లు అక్కడ బిగించు. రెండు

ప్రసిడెంట్ పాలెస్ మీదికి రెండు ఎయిర్‌పోర్ట్ మీదికి గురి చెయ్యి.

మొజాస్కీ మొదటి రాకెట్ కరక్ట్‌గా రెండున్నరకు పేలుస్తాడు. ఆ రాకెట్ శబ్దం వినంగానే నీవు గ్రెనైడ్స్ వదలడం మొదలుపెట్టు!

బిల్లీ అండ్ డాబూ మీ ఇద్దరివెంట చెరొక అయిదుగురు సైనికులు వుంటారు. బిల్లీ నీవు హెడ్‌క్వార్టర్స్‌లోని సైనికులు పాలస్‌వైపురాకుండా అరికట్టాలి. డాబూ నీవు ఎయిర్‌పోర్ట్ నుండి చావగా మిగిలిన వాళ్ళు పాలస్‌వైపు రాకుండా ఆపాలి.

రైట్! నెక్స్ట్! మార్కో నువ్వు హ్యాండ్‌గ్రెనేడ్లు వదలటం పూర్తవ్వగానే మిగతా వాటితో, నీసైనికులతో నన్ను వచ్చి పాలస్ ముందు కలుసుకో. అలాగే మొజాస్కీ నువ్వు గూడా! పదిరాకెట్లు కాల్చడం అయ్యాక నాదగ్గరికి వచ్చేయి. ఏమైనా అన్‌దిస్పాట్ మార్పులుంటె వైర్‌లెస్‌లో చెపుతాము... ఓ. కె..."— అన్నాను గోడమీద వేసిన కాంబో మేప్‌మీద వివిధ స్థలాలు చూపెడుతూ.

అందరి ముఖాలోన్నూ ఒరకమైన టెన్షన్ కనిపిస్తోంది.

ఓ. కె!"— అన్నారు నలుగురూ.

ఆపరేషన్ కంగారూ అమలుపర్చడానికి ఇంకా అరుగంటల వ్యవధివుంది.

10

రాత్రి ఒంటి గంటయింది. కంగారూ సముద్రతీరం జిబ్రాల్టర్‌కు అయిదుమైళ్ళ దూరంలో వుంది. చకచక అందరం మోటార్ బోట్లలోకి దిగాము. సైనికులందరికీ ఒక్కొక్కళ్ళకి రెండేసి మిషన్ పిస్టల్స్ ఇచ్చాను. యుద్ధంలో ఒకటి జామ్ అయితే రెండోది పనికొస్తుందని. బిల్లీ దళం

మరోరెండు కేసులు తీసుకొన్నారు.

మొజాస్కీ, మార్క్‌లు ఇద్దరూ చెరోకబోటులో తమ ఆయుధాల్తో ఎక్కారు. మెల్లిగా చాలా తక్కువ స్పీడ్‌తో కాంబో రేవుకేసి బయల్దేరాము.

"గుడ్‌లక్ ఫ్రెండ్స్"— అరిచాడు పైనుండి జార్జి....

జీనిత్ 1200 మోటారుబోట్లు నిశ్శబ్దంగా కాంబోకేసి సాగిపోవడం మొదలెట్టాయి. ముందు డాబూ బోటు, తర్వాత నాబోటు, మధ్యలో మొజాస్కీ మార్క్‌లబోట్లు చివర బిల్లీ. బోటుకు బోటుకు మధ్య దూరం యాభై గజాలు... వైర్‌లెస్ సెట్ ఆన్‌చేసి నలుగుర్ని కాంటాక్ట్ చేశాను. క్రొత్త బేటరీలు కావడం వలన చక్కగా పనిచేస్తున్నాయి.

సరిగ్గా పదినిముషాలు తక్కువరెండుకు కాంబోరేవులో ప్రవేశించాయి. మాబోటురేవుదగ్గర పడగానే ఇంజన్లు ఆపుచేసి, మిగిలిన యాభై గజాలు తెడ్లు వేశాము. కాంబోనగరమంతా నిశ్శబ్దంగా నిద్రపోతున్నట్లుంది. చరచర బోట్లను ఒడ్డునేవున్న కొయ్యదిమ్మలకు బిగించేశాము.

మొజాస్కీ రాకెట్ లాంచరును ఒడ్డునేకొద్దిగా ఎత్తుగా వున్న ప్రదేశంలో బిగించాడు. మార్క్ తన అనుచరులు ముగ్గురితో పాడుబడిన భవనం వైపు ఒడ్డమ్మటె వెళ్ళిపోయాడు.

బిల్లీ, డాబూలు ఒసారి మాప్‌ను పరిశీలించి, ఇద్దరూ తమ అనుచరుల్ని ఆర్మీహెడ్ క్వార్టర్స్ దిశగా, ఎయిర్‌పోర్టు వైపు సాగిపోయారు. నేను మొదటి రాకెట్ ప్రేలేవరకూ మొజాస్కీతోనే వుండదల్చుకొన్నాను. నా యిల్యూమినేషన్ వాచ్‌లో నిముషాలు చకచకా దొర్లిపోతున్నాయి. అమావాశ్య రోజులు కావడంవల్లా, రేవుప్రాంతంలో దీపాలులేకపోవడం వలన

చీకట్లో మేము ఎవరికన్నా కనిపిస్తామేమో అనే బాధలేదు.

టైముచూసు కొన్నాను. రెండూపదిహేనుఅయింది. ఈ పాటికి మార్క్ తనస్థలానికి చేరుకొని సిద్ధపడుతూ వుంటాడు దిర్లిడాబాలు తమప్రదేశాలు చేరుకోవడానికి మరో అయిదు నిముషాలు పట్టొచ్చు.

ఓరకంగా వాళ్ళపని కొద్దిగా తేలిక. ఎయిర్ పోర్ట్నుండి సైనికులు వేగంగా పాలస్వైపు వచ్చే అవకాశం చాలా తక్కువ. ఎందుకంటె వాళ్ళకు మోటారు వాహనాలు ఏమీలేవు. అందుచేత వేగంగా ఎయిర్పోర్ట్ బిల్డింగ్వదలి మైలుదూరంలో వున్న ప్రెసిడెంట్ రక్షణకు రాలేరు. పైగా మార్క్ ప్రయోగించే గ్రేనేడ్ల ధాటికి వాళ్ళు ఎయిర్పోర్ట్ ప్రాంతంనుండి నగరంవైపు రాలేరు. ఎవరైనా దారితప్పిరావడం సంభవిస్తే వాళ్ళను అంతం చెయ్యడమే మాదళం పని.

ఇంకా పదినిముషాలుంది. మేమునిలబడిన గుట్టమీదికి ప్రెసిడెంట్ భవనం చెట్లమధ్యలో నుండి అస్పష్టంగా కనిపిస్తోంది. మొజాస్కీ లాంచింగ్ పేడ్ను ప్రెసిడెంట్ భవనంపైనే గురిచేసి సిద్ధంగావున్నాడు. వైర్లెస్ సెట్టు గుయ్మని శబ్దం చేసింది.

"యస్! కమాండ్! పోస్ట్!"

"డాబా రిపోర్టింగ్... మేము సిద్ధం"–

"ఓ.కె... వాచవుట్!"- అన్నాను.. ట్రాన్స్మిషన్ ఆగిపో

చెట్లవైపు వస్తున్నారు...''—

''ఆర్ యు ష్యూర్''— అడిగాను...అనుకొన్న టైమ్‌కి ఇంకా నాలుగునిముషాలు వ్యవధివుంది.

''ష్యూర్..., చాలెంజీ చేస్తున్నారు... ఎవరోగంట మ్రోగి స్తున్నారు''...—బిల్లీగొంతులో ఆతృత కనిపిస్తోంది

''ఓ.కె.. అవర్ యువర్‌సెల్ఫ్ అండ్ ఫైర్!''— అన్నాను ఎక్కడో చర్చిగంటలు మోగుతున్న శబ్దం వినిపిస్తోంది. బహుశా హెడ్‌క్వార్టర్స్ అలారం అయ్యుండాలి.

''మార్క్''— పిలిచాను వైర్లెసులో...

''యస్! హియరింగ్!''— అన్నాడు మార్క్ అవతల నుండి.

''ఆర్ యూ రెడీ?''—

''రెడీ!''— దూరంగామెషిన్‌గన్ పేలినచప్పుడువినిపించింది.

''స్టార్ట్ ఫైరింగ్!''— అన్నాను...

''ఓ. కె!''— ట్రాన్స్‌మిషన్ ఆగిపోయింది.

ఆర్మీహెడ్ క్వార్టర్‌దిశగా వరసగా మిషన్‌గన్స్ పేలు తున్న చప్పుళ్ళు వినిపిస్తున్నయ్. ఆనలుగురు తుపీష్‌సైనికుల ఆశ్చర్యాన్ని, హెడ్‌క్వార్టర్స్ బారక్స్‌లో నిద్రపోతున్న సైనికుల కంగారును ఊహించుకోగలను.

''యస్! బాస్''!— అన్నాడు మొజాస్కీ లాంచింగ్‌పిల్ మీదచెయ్యివేసి.

''ఫైర్!''—అన్నాను···

మొజాస్కీ చేతిలో లాంచింగ్‌పిల్ తిరిగింది దూరంగా ఆర్మీహెడ్‌క్వార్టర్స్ వద్ద పెద్ద పేలుళ్ళు వినిపిస్తున్నాయి. మిషన్‌చప్పుళ్ళు, గ్రెనేడ్ పేలుళ్ళతో హెడ్‌క్వార్టర్స్ వున్న ప్రదేశం మారు మోగుతోంది.

లాంచింగ్ పాడ్‌మీద నుండి మొదటి రాకెట్ ప్రెసిడెంట్ భవనం వైపు దూసుకపోయింది. హెడ్‌క్వార్టర్‌లో శబ్దాలకు ఈ పాటికి పాలస్‌లో అందరూ మేలుకొని వుంటారు... మా నాలుగురి కళ్ళు పాలస్ మీదే వున్నాయి.

మొజాస్కీ గురి అమోఘం. మొదటి రాకెట్ తిన్నగా ప్రెసిడెంట్ పాలెస్ గోపురానికి తగిలింది. మెరుక్యూరీ కరిగి పెద్ద మెఱుపు మెరిసింది. చెవులు చిల్లులు పడేశబ్దం వినిపించింది.

"వెల్‌డన్ మొజాస్కీ! ఒక్కొక్క డిగ్రీతేడాలో రెండేసి నిముషాల తేడాలో పదిరాకెట్లు కాల్చేయి. తర్వాత నీలిసి స్టేంట్‌తోసహా' మిగిలినరాకెట్లతో పాలెస్ దగ్గర నన్ను కలుసుకో"— అన్నాను నాఅనుచరుడికి సైగచేసి పాలెస్ వెళ్ళేదారివైపు పరిగెడుతూ...

కాంబోనగరం నిముషాల్లో అల్లకల్లోలం అయిందని చెప్పడానికి. మీాకు వినిపిస్తున్న అరుపులు, కేకలుచాలు, ప్రెసిడెంట్ పాలెస్ ఊరుకు ఎడంగా విశాలమైన ప్రదేశంలో కట్టడం మావ్యూహానికి మంచిదయింది. పాలస్ సింహద్వారానికి ఎదురుగావున్న చెట్ల మధ్యకి చేరుకొన్నాము. అక్కడినుండి పాలస్ స్పష్టంగా కనిపిస్తోంది. నావెనకే ఓ నీగ్రోసోల్జరు స్పేర్‌గ్రెనేడ్ లాంచర్ని, గ్రెనేడ్సు బాక్సుని మోసుకొచ్చాడు.

నేను చకచకా గ్రెనేడ్‌లాంచర్ని ఫిట్‌చేసి సిద్ధంచేశాను. పాలస్ మొత్తం ఒక్కసారి మేలుకొన్నట్లుంది. పాలస్‌నిండా లైట్లు దేదీప్యమానంగా వెలుగుతున్నాయి. జైలుపాలస్ వెనుక అండర్ గ్రౌండులో వుండడంవలన డాక్టర్‌రసూలికి ప్రమాదం సంభవించే అవకాశంలేదు. పాలస్ లైట్లన్నీ దేదీప్యమానంగా వెలుగుతున్నాయి

"ఫూల్స్!— అనుకొన్నాను మనసులోనే. పాలస్‌గార్డ్సుకి

హఠాత్తుగా మెఱుపులా జరిగిన దాడివల్లదిక్కుతోచక పొలస్ గోడమీద, భవనం కప్పుమీద హడావిడిగా ఇష్టంవచ్చినట్లు రైఫుల్స్ పేలుస్తూ అటూ ఇటూ పరిగెత్తడం తప్ప ఏమీ చెయ్యడం లేదు.

మొజాస్కీ వదుల్తోన్న రాకెట్లు అప్పుడే నాలుగు పొలస్ మీద పడినయ్. రాకెట్ పడినప్పుడల్లా పెద్ద శబ్దంతో ఆ భాగం భవనం బీటలుపడి కూలుతోంది.

పొలస్ గార్డ్స్ భవనానికి చుట్టూ వున్న ఖాళీస్థలంలో ఎడంగా కట్టిన చిన్న బిల్డింగ్‌లో వుంటారు. నైర్‌లెస్ ఆన్ చేశాను.

"మొజాస్కీ! కరెక్ట్ యువర్ టార్గెట్! సేవ్ ఎలి వేషన్...రెండు రాకెటు టెన్ ఓ క్లాక్‌కి, రెండు టూ ఓ క్లాక్‌కి—ఒకరాకెట్ ఫైవ్ డిగ్రీస్ ఎలి వేషన్, ట్వెల్వ్ క్లాక్‌కి వెయ్యి"—అన్నాను...

"ష్యూర్ కల్నల్!" మొజాస్కీ...

మార్క్! ఎలావుంది?"—అడిగాను.

"మరో ఆరగంటలో వంద గ్రెనేడ్లు పూర్తవుతాయి"

"గుడ్!కారీఆన్!"—

"బిల్లీ వినపడుతోందా?"—అడిగాను...

"ష్యూర్! మార్క్ గ్రెనేడ్లు పెధవల్ని అదరగొడు తున్నాయి. ఆ మొదటి నలుగురు తప్ప వూ వైపు ఎవ్వరూ రాలేదు. బారెక్స్ అన్నీ కాళీ అయ్యాయి. దాదాపు రెండు వందల మంది చచ్చి వుంటారు...."—అన్నాడు ఓక్లే వుత్సాహంగా.

"గుడ్!అమ్యూ షన్ నివేస్ట్ చేయకండి. పారి పోయే వాళ్ళ వెంట పడొద్దు. పొలస్ వైపు ఎవరన్నా రావాలని

ప్రయత్నిస్తే మాత్రం కాల్చి పారేయండి''-అన్నాను సంతోషంగా,

అక్కడ వున్న సైనికులలో బహూశా జీవితంలో ఫ్లయింగ్ గ్రెనేడ్స్ చూసిన వాళ్ళు వుండి వుండరు.

''కొంత మంది వెనక అడవుల్లోకి పారి పోతున్నారు...'' —అన్నాడు బిల్లీ.

''రైట్ ! వెళ్ళనియ్యి...''-అన్నాను.

''ఓ, కె. —''—

''మార్క్!''—మళ్ళీ పిలిచాను...ఓ నిముషం తరువాత మార్క్ లైన్లోకి వచ్చాడు.

''యస్ కల్నల్''—

ఆర్మీ హెడ్ క్వార్టర్స్ మీదకు గురిచేసిన గ్రెనేడ్ లాంచర్లలో ఒకదానికి ఎలివేషన్ డిగ్రీ పెంచు. వెనక అరణ్యంలోకి చాలామంది పారి పోతున్నారు...''—

''ఓ. కె...కల్నల్!''—

''డాబూ!...డాబూ! హియర్ మి..,దిస్ ఙ్ కమాండ్'' పిలిచాను...

డాబూ కంఠం వినిపించింది. ప్రక్కనున్న స్త్రీగో సోల్జరు నాభుజంతట్టాడు...నేను చూసూ నే వున్నాను. కొంత మంది నిషేన్ సైనికులు పాలస్ తలుపుకు వున్న ఉన్న తలుపు తెరుచుకొని బయటకు వస్తున్నారు...

''హోల్డాన్ డాబూ!''—అని గ్రెనేడ్ లాంచర్ని తిన్నగా సింహ ద్వారానికి ఎదురుగా త్రిప్పాను., ట్యూబ్ గ్రెనేడ్ వేసి హాండిల్ నొక్కాను...జుఁయు మని శబ్దం...గ్రెనేడ్ తలుపుకు పది గజాల ఇవతల పడి పేలింది. బయటకు వస్తున్న సైనికులు లోపలికి వెళ్ళడానికి పరిగెత్తి ఒకరి

మీద ఒకరు పడి తోసు కొంటున్నారు...

ట్యాబ్‌ను సరిచేసి రెండో గ్రెనేడ్ వదిలాను...కరెక్టుగా తలుపు దగ్గర పడింది. చక చకా నాలుగు గ్రెనేడ్‌లు సింహద్వారంచుట్టూ పడేట్టు వదిలాను...తలుపుకు ఓ ప్రక్క పెద్ద కంత పడింది. ఇంకెవరూ ఆ ద్వారం లోంచి బయట కొచ్చే ప్రయత్నం చేయరు.

మొజాస్కీ వదిలిన రాకెట్లు పెద్ద శబ్దం చేస్తూ పాలస్ కాంపౌండ్‌లో పడుతున్నాయి.

"డాబూ! పొజిషన్ ఎలా వుంది"—అడిగాను...

"ఎక్సిలెంట్ బాస్! నగరం వైపు ఎవరూ వచ్చే ప్రయత్నం చేయ్యడం లేదు...పది మంది సైనికులతో ఓ జీపు మాత్రం ఇటు వచ్చింది..కాల్చి పారేశాము...చచ్చిన వాళ్ళు చావగా మిగిలిన వాళ్ళు ఎయిర్‌పోర్ట్ వెనుక వైపుకు పారిపోతున్నారు..." అన్నాడు డాబూ ఉత్సాహంగా.

శత్రు సైనికులు ఎవ్వరూ ఒక్క గుండు కాల్చిన పాపాన పోలేదు. హఠాత్తుగా జరిగిన మెఱుపు దాడి వల్ల కంగారూ సైనికుల కెవ్వరికీ కాళ్ళు చేతులు ఆడలేదు. వాళ్ళు షక్ నుండి తేరుకొనే లోపలే సగం మంది సైనికులు చచ్చారు, మిగిలిన సగం భయాదోళంనలతో దిక్కు తోచక అటూ ఇటూ పరిగెడుతున్నారు.

"గుడ్! కీప్‌యువర్ ఎండ్"—అన్నాను పాలస్ వైపు చూస్తూ...

కొంత మంది కంగారూ సైనికులు కూలకుండా మిగిలి వున్న భవన భాగం మీద ఎక్కి నిలబడి, రాకెట్లు వస్తున్న వైపు రైఫుల్సు నిలబడి కాలుస్తున్నారు. నా ప్రక్కన వున్న సైనికుడిని సైగ చేశాను...అదే క్షణంలో మొజాస్కీ

పదో రాకెట్టు ఆ భాగం మీద పడింది...

"బాస్ పది అయి పోయినయ్"—పిలిచాడు మొజాస్కీ...

"ఫైన్ జాబ్! మిగిలిన నాలుగు పాడ్ మీద ఫిక్స్ చేసుకొని ఇక్కడకు వచ్చెయ్యండి. పాలెస్ ఎదురుగా తాడి చెట్ల మధ్య వున్నాను"—చెప్పాను...

"అయిదు నిముషాల్లో వస్తాను"

"బాస్! డిసీజ్ మార్క్"—

"బాస్ హియర్!"—

"మరో పాతిక మిగిలినయ్... హెడ్ క్వార్టర్సులో పురుగు కూడా మిగిలినట్లు లేదు... భవనం సగం కూలి పోయింది. మా వైపు రైఫుల్ త్రిప్పిన వాడు లేదు..."—

"రైట్! ఆ మిగిలినవి ఎయిర్ పోర్టు మీద సగం- అడవిలో సగం వేసేసి ఇక్కడకు వచ్చేయండి" పొజిషన్ చెప్పాను.

ధన్ః మన్న శబ్దం వినిపించింది.... మాకు పది గజాల అవతల వున్న తాటి చెట్టు విరిగి క్రింద పడింది. ఎవరో సింహ ద్వారం పైన వున్న 30 యమ్. యమ్. ఫిరంగి కాలుస్తున్నారు...చటుక్కున గ్రెనేడ్ లాంచరు ట్యూబును ఆ వైపుకు తిప్పాను...గ్రెనేడ్ వేసి హండిల్ నొక్కాను...ఫిరంగి, గ్రెనేడ్ ఒకేసారి పేలాయి...మే మిద్దరం ఎగిరి అవతలకు దూరి బోర్లపడ్డాము...మేము ఇందాక నిలబడిన చోటుకు రెండు గజాల దూరంలో పడింది. ఫిరంగి గుండు. సింహద్వారం పై భాగం మీద నుండి చప్పుడు చేసుకొంటూ ఫిరంగి గుండు క్రింద పడింది.

దుమ్ముదులుపు కొంటూ లేచినిలబడ్డాము...

"హేండ్సప్!"— అన్నారెవరో వెనకనుండి....

ఒక్కసారి గుండె జల్లుమంది... తలమీద చేతులు పెట్టుకొని వెనక్కి తిరిగాను...

టపటప మిషన్‌గన్ పేలింది ఓ ప్రక్కనుండి... ఎవరో గట్టిగా అరిచి క్రిందపడ్డారు...

"బాస్టర్డ్!"– అంటూ నవ్వుతూవచ్చాడు మొజాస్కీ...

అగ్గిపుల్ల వెలుతురులో చూశాను.... కెప్టెన్ ట్రూమా శరీరం తూట్లుపడివుంది. ఎయిర్‌పోర్ట్ దగ్గర్నుండి పరిగెత్తి వచ్చుండాలి.... చెమటతో తడిసిపోయివుంది యూనిఫాం అంతా....

"వాట్ నెక్స్ట్?"– అన్నాడు మొజాస్కీ రొప్పుతూ...

"మొదటి రౌండ్ గెలిచాము... ఇప్పుడు పాలస్‌లో ప్రవేశించాలి"– అన్నాను వైర్‌లెస్ ఆన్‌చేస్తూ...

అందరూ ఫైరింగ్ ఆపేయడంతో అంతా క్షణం నిశబ్దమైనట్లనిపించింది. పాలస్‌లోనుండి విపరీతమైన ఆక్రందనలు రోదనలు వినిపిస్తున్నాయ్...

బిల్లీ, మార్క్, మొజాస్కీ, పదిమంది సైనికులు, మిషన్ గన్‌లతో సిద్ధంగా వున్నారు. డాబూను వైర్‌లెస్‌లోపిలిచాను...

"డాబూ! వేంపాలస్‌లోకి వెళ్ళుతున్నాం... నువ్విద పాలస్ వెనక ప్రక్క కవర్ చెయాలి"– చెప్పాను...

పదినిముషాల్లో డాబూ తన సైనికుల్తో, పాలెస్ వెనక వైపు లచ్చేలో పొజిషన్ తీసుకొన్నాడు.

"రైట్ ... మార్క్ మిగిలిన గ్రెనేడ్లతో నువ్వు మరోక పోల్జరు వెనకవుండిమీరు కవర్ ఇవ్వండి... మీరువరసగా గ్రెనేడ్లు పేలుస్తుంటె ఎవరికీ ఎదురొప్పి మీ మీదర్త ఫైర్ పేల్చెఅవకాశంవుండదు... ఓ. కె...!"– మార్క్ తల వూపి లాంచర్లు సిద్ధం చేయడంతో మునిగిపోయాడు...

"మొజాస్కీ! నువ్వు ఆ మిగిలిన నాలుగురాకెట్లు కాల్చాలి ముందు ఆ సింహద్వారం తలుపులు బద్దలు కొట్టాలి..."–

మొజాస్కీ చకచకా పాడ్‌ని అడ్జస్ట్‌చేశాడు... సీల్‌గ్రూను తిరిగింది... సయ్‌మనివెళ్ళిన రాకెట్టు తలుపుకు తాకింది... పెద్ద పేలుడుతోపాటు సింహద్వారం తలుపులు ముక్కలయి క్రిందపడింది. దాంతోపాటు సింహద్వారం గోడసగంకూలిపడింది అదేక్షణంలో మార్క్ మళ్ళీ గ్రెనేడ్లు వదలడం మొదలు పెట్టాడు.. మొజాస్కీ మిగిలిన రాకెట్లతో గోడంతా పడ గొట్టాడు.

పగిలిన ప్రహారీగోడలోంచి చావగా మిగిలిన వాళ్ళు ప్రాణ భయంతో పరిగెత్తుకు వస్తున్నారు.... టపటప మెషిన్‌గన్లు కాలుస్తూ ముందుకు పరిగెత్తాము ... సింహద్వారం వరకూ వెళ్ళాక వైర్‌లెస్‌లో చెప్పాను.

"మార్క్! ఇక ఆపెయి!"–

రైట్ బాస్!"–

ప్రహరీ లోపల చచ్చినవాళ్ళు, గాయపడిన వాళ్ళు, గుట్ట లుగా పడివున్నారు. మెషిన్ గన్స్ కాల్చుకొంటూ భవనం వైపు పరుగెత్తాము. బహుశా బలవంతుడైన శత్రువునుఎదిరించలేము. అనే నిశ్చయానికి వచ్చారో, లేక మెఱపుదాడికి, వాళ్ళ మనసులు చెడినయ్యో తెలియదు...కాని ఒకరిద్దరు సైనికులు తప్ప భవనం వైపునుండి ఎవరూ మాపీద కాల్పులు జరపలేదు...

జనరల్ నిషాన్ నివాసం వైపు పరిగెత్తాను నేను... మొజాస్కీని మరో నలుగురు సోల్జర్సు అండర్ గ్రౌండ్ జైలు వైపు పంపాను...జనరల్ నిషాన్ వుండే గదులు సగం కూలి పోయి వున్నాయి...వాటిలోనుండి ఎవరో మావైపు రైఫిల్

కాల్చారు...

"మైగాడ్!" అన్నాడు బిల్లీ క్రింద పడుతూ...

నాలుగు మిషన్ గన్లు సోఫాను తూట్లు చేసినయ్...బిల్లీ తొడలో దిగబడిందిగుండు...బిల్లీని ఓ సైనికుడికి అప్పజెప్పి నిషాన్ గదివైపు పరిగెత్తాము...చుట్టుప్రక్కల గదులు కూలి పోయినా నిషాన్ గదిమాత్రం చెక్కు చెదరకుండా వుంది...చటుక్కున తలుపుతీసి ఓ సారి లోపలకు గన్ పేల్చాము...ఏ చప్పుడు లేదు...

మెల్లగా లోపలకు నడచాము...గది మధ్యలో సోఫాలో ఓ అకారాం కనిపించింది. దగ్గరకు నడిచాను...జనరల్ నిషాన్ చలన రహితంగా సోఫామీద వెల్లకిలా పడివున్నాడు. అతని కణత మీద నుండి రక్తం ధారగా కారి సోఫాను తడుపుతోంది. అతని కుడిచేతి వేళ్ళు, రివాల్వర్‌కు ఇంకా బిగుసుకొనే వున్నాయి...

"డర్టీకవర్ట్! మనతో పోట్లాడి చస్తే హీరోస్ ఫ్యునరల్ ఇచ్చేవాణ్ణి వెధవకి"—అన్నాను అసహ్యంగా...

జనరల్‌కు తగ్గచావు కాదది.

"అవును ! జనరల్‌కు తగ్గచావుకాదది. థాంక్యూ వెరిమచ్ కమాండర్! "—గంభీరంగా వినిపించింది...

చటుక్కున అవైపు తిరిగి చూసాను. అప్పటివరకూ అతనక్కడ ఉన్నట్లు మేమెవ్వరం గమనించలేదు. దట్టంగా పెరిగిన గడ్డం, కొద్ది బట్టతల, మొద్దు పెదిమలు, చప్పిడి ముక్కు, వెండిఫ్రేము కళ్ళజోడు...

"హుదహెల్ ఆర్‌యూ! "—అన్నాను మెషిన్‌గన్ అతని వైపు త్రిప్పి...

"రసూలీ! డాక్టర్ రసూలీ! "—అన్నాడతను గంభీ

రంగా.—''వీరా రాకెట్లదాడికే అండర్‌గ్రౌండ్ జైలు కప్పు కూలింది....లోపలవున్న వాళ్ళెవరూ నన్ను పట్టించుకోలేదు. ఏలా అయినా నిషాన్‌ని పారిపోకుండా పట్టుకొని ప్రజా న్యాయ స్థానంలో విచారించాలని ఇక్కడకువచ్చా...అప్పటికే ఆత్మహత్య చేసుకొన్నాడు''—అన్నాడతను...

మెల్లగా మెషిన్ గన్‌ని క్రిందకు దింపాను.

''గ్లాడ్‌టుసీయూ డాక్టర్! రండి! ప్రభుత్వాన్ని స్వాధీనం చేసుకొన్నట్లు ప్రకటన చెయ్యండి!''—అన్నాను...

''థాంక్యూ వెరిమచ్‌సోల్జర్స్!''—అన్నాడు రసూలీ లేచి నిలబడుతూ.

—: ఐపోయింది :—